ప్రభాత సమాచారం
https: epaper.prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ గురువారం । 15 మే 2025 । ■ 13 పేజీలు


13

## కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం విక్రయించాలి

◆ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు ◆ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్


❖ వివరాలు 12

# ఉపాధి హామీ.. ఏదీ జవాబుదారీ?

■ ఉపాధి హామీ పనులపై.. కూలీలలో తగ్గుతున్న ఆసక్తి..? ■ గతంలో అద్భుతం.. నేడు అధ్వానం ■ రోజురోజుకు తగ్గుతున్న ఉపాధి హామీ కూలీలు

■ ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమేనా ■ క్షేత్రస్థాయి పరిశీలనకు ఆసక్తి చూపని జిల్లా అధికారులు ■ మండల అధికారుల సమావేశంతో సరిపెట్టుకుంటున్న ఉన్నతాధికారులు

■ తూతు మంత్రంగానే ఉన్నతాధికారుల పర్యటనలు ■ ఉన్నతాధికారుల తీరుపై మండిపడుతున్న ప్రజలు ■ క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించాలని డిమాండ్ చేస్తున్న స్థానికులు

గ్రామీణ పేదలకు జీవనోపాధి కల్పించే ఉపాధి హామీ పథకం అమల్లో జవాబుదారీతనం లోపిస్తున్నది. గ్రామాల్లో వసతుల కల్పనకు, వ్యవసాయ తోడ్పాటుకు, రైతులకు ఆసరాగా నిలుస్తున్న ఉపాధి హామీ పథకం అమలు తీరుపై ఏటేటా ఫిర్యాదులు పెరుగుతున్నాయి. ఏదైనా సమస్యను పరిష్కరించడంతో పాటు అదిపునరావృతం కాకుండా చూడాల్సిన అధికార యంత్రాంగం.. పట్టించుకోక పోవడంతో సమస్యలు తీవ్రమవుతున్నాయి. ప్రతీ ఒక కూలికి వంద రోజులు పని కల్పించి ఆర్థికంగా ఆదుకోవాలన్న గొప్ప సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభివంచారు. కానీ కొందరు జిల్లా ఉన్నతాధికారుల నిర్లక్ష్యంతో ఉపాధి హామీ పథకం నీరుగారుతోంది. కూలీలకు ఉపాధి హామీ పథకంపై అవగాహన లేకపోవడంతో పని దొరకక వలసలు పోతున్నారు. ప్రతీ గ్రామంలో ఉపాధి హామీ పనులపై అవగాహన కల్పించాల్సిన సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. దీంతో కూలీలు ఉపాధి హామీ పనులకు దూరమవుతున్నారు. జిల్లా స్థాయి ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించడంతో కూలీలకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది.

*- ప్రభాత సమాచారం, కుభీర్*

---

సొంత వైద్యం..

## మొదటికే మోసం

అనారోగ్యానికి గురైతే వైద్యులను సంప్రదించాలి..

మారుమూల గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు..

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

2

ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



ఆదివాసీ గ్రామాల్లోని ప్రజలకు వైద్య సేవలను అందించాలనే సదుద్దేశంతో జిల్లా పోలీసు యంత్రాంగం బోథ్ మండలం పట్నాపూర్‌లో జిల్లా వైద్య శాఖ, నిర్మల్ స్వప్నసూపర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రారంభించి మాట్లాడారు. ఆదివాసీలు వైద్యులను సంప్రదించిన తర్వాతనే మందులను వాడాలని సొంత వైద్యం శ్రేయస్కరం కదన్నారు.

16న నిర్మల్‌కు రెవెన్యూ శాఖ మంత్రి

## పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాక

ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ జానకి షర్మిల

---

ప్రభుత్వ భూములను

## ఆక్రమిస్తే కఠిన చర్యలు



జిల్లాలో ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ హెచ్చరించారు. ఇటీవల జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో భూములు ఆక్రమణకు గురవుతున్న విషయాలు గుర్తించామన్నారు.



13

## పనిచేసే వారికే పదవులు

■ కట్టర్ కాంగ్రెస్ వాదులుగా నాయకులు, కార్యకర్తలు మారాలి..!

■ ప్రతీ ఒక్కరు చిత్తశుద్ధితో పని చేయాలి, ప్రజలతో మమేకం కావాలి..

■ ఖానాపూర్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో టీపీసీసీ పరిశీలకులు

పార్టీ కోసం పనిచేసిన వారికే పార్టీ సంస్థాగత, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఉంటుందని టీపీసీసీ ఉమ్మడి జిల్లా పరిశీలకులు చంద్రశేఖర్ గౌడ్, అవేజ ఖాన్ పేర్కొన్నారు. పట్టణంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అధ్యక్షతన నిర్వహించిన పార్టీ నియోజకవర్గస్థాయి విస్తృత సమావేశానికి వారు హాజరై మాట్లాడారు. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి మరోసారి సీఎం అయ్యేలా పని చేస్తానని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాకు నామినేటెడ్ పదవులు వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

---

## గాలివాన బీభత్సం

### పంటలు వర్షార్పణం

■ అకాలవాన అన్నదాతను ఏడిపిస్తోంది ■ నిండు వేసవిలో వరుణ దాడి

■ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గాలివాన బీభత్సం ■ కల్లాల్లో తడిసిన ధాన్యం..

■ నిర్మల్‌లో కొట్టుకుపోయిన టార్పాలిన్లు ■ ఆందోళనలో అన్నదాతలు

FARMERS LOSS DUE TO HEAVY RAIN

అకాలవాన అన్నదాతను ఏడిపిస్తోంది.. నిండు వేసవిలో వరుణ దాడి తెలియక రైతాంగం లబోదిబోమంటున్నారు. వాతావరణ మార్పులతో ఉరుకులు..పరుగులు పెడుతున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బుధవారం సాయంత్రం గాలి వాన బీభత్సం సృష్టించింది. నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లో వర్ష ప్రభావం ఎక్కువగా ఉంది. నిర్మల్ జిల్లాలో గోదావరి పరివాహక మండలాల్లో గంటకుపైగా కురిసిన భారీ వర్షం రైతాంగాన్ని తీవ్రంగా నష్టానికి గురిచేసింది. రైతులు తాము ఆరుగాలం పండించిన పంటను జాతీయ రహదారులకు ఇరువైపులా, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టారు. ఉదయం నుంచి భానుడు మండిపడ్డాడు.. వాతావరణం బాగానే ఉందని ఎక్కడ వారు అక్కడ సర్దుకున్నారు. సాయంత్రం అకాల వర్షం రావడంతో ఆరబెట్టిన ధాన్యాన్ని కాపాడుకోవడానికి రైతులు పరుగులు తీశారు.






# సొంత వైద్యం పనికిరాదు

## అనారోగ్యానికి గురైతే వైద్యులను సంప్రదించాలి - ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్

**బోథ్, మే 14 (ప్రభాత సమాచారం)**

మారుమూల ఆదివాసి గ్రామాలలో ఉంటున్న ప్రజలకు వైద్య సేవలను అందించాలని సదుద్దేశంతో జిల్లా పోలీసు యంత్రాంగం బోథ్ మండలం పట్నాపూర్ గ్రామంలో జిల్లా వైద్య శాఖ, నిర్మల్ స్వప్నసూపర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీలు వైద్యులను సంప్రదించిన తర్వాతనే మందులను, టాబ్లెట్లను, వాడాలని సూచించారు. అనవసరంగా జ్వరం టాబ్లెట్లు, నొప్పి టాబ్లెట్లను వాడటం వల్ల కిడ్నీ సమస్యలు, నరాలకు సంబంధించిన సమస్యలు సంభవిస్తాయని తెలిపారు. గ్రామాల్లో ఎలాంటి వ్యాధులు వచ్చినా ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులను సంప్రదించాలని, బాబాలను, మూఢనమ్మకాలను, చెట్ల మందులను వాడడం శ్రేయస్కరం కాదని సూచించారు. ఆదివాసీలు గంజాయికి దూరంగా ఉండాలని, గంజాయి వాడకం వల్ల సమాజం నష్టపోతుందని అన్నారు. యువత రోడ్డు ప్రమాదాలు జరగకుండా సరైన వయస్సు వచ్చిన తర్వాతనే లైసెన్స్ తీసుకొని వాహనాలను నడపాలని సూచించారు. అనవసరంగా జ్వరం వచ్చిందని, నొప్పి మాత్రలు వాడటం వల్ల కిడ్నీ సమస్యలు, నరాలకు సంబంధించిన సమస్యలు వస్తాయన్నారు. ఉచిత వైద్య శిబిరంలో నిపుణులు అందజేసిన మందులను వాడాలన్నారు. అనవసరంగా చిన్న సమస్యలకే మందులను వాడి లేని సమస్యలను కొనితెచ్చుకొవద్దన్నారు. ముఖ్యంగా యువత రోడ్డు ప్రమాదాలు జరగకుండా సరైన వయస్సు వచ్చిన తర్వాతనే లైసెన్స్ తీసుకొని వాహనాలను నడపాలని మైనర్ డ్రైవింగ్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలకు కారణమై ప్రాణనష్టం సంభవిస్తుందన్నారు. వాహనం నడిపే సమయంలో నిబంధనలను పాటిస్తూ హెల్మెట్ ధరించాలని సూచించారు. యువత సైబర్ క్రైమ్ బారిన పడకుండా ఉండాలని, ప్రస్తుత సైబర్ నేరగాళ్లు వినియోగిస్తున్న నూతన పద్ధతులపై ప్రజలకు యువతకు వివరించారు. సైబర్ క్రైమ్ ప్రస్తుతం ఆన్‌లైన్‌లో నందు జరుగుతున్న మోసాలు ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, స్టాక్ మార్కెట్ ఫ్రెండ్, సోషల్ మీడియా ఫ్రాడ్ ఇలాంటివి జరుగుతున్న సందర్భంలో ప్రతీ ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. అదేవిధంగా డయల్ 100 ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100ను సంప్రదించాలని, జిల్లా పోలీసు యంత్రాంగం నిమిషాల వ్యవధిలో సంఘటన స్థలాలకు చేరుకొని సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తుందన్నారు. త్వరలోనే జిల్లా పోలీసు యంత్రాంగం తరపున జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కేటాయించిన ప్రదేశాలలో విధులను నిర్వర్తించాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ మెడి సిన్, యూరాలజీ, గైనకాలజీ, న్యూరాలజీ, పీడియాట్రిషన్, ఆర్థోపెడిక్ విభాగానికి చెందిన వైద్యులు వైద్య చికిత్సలను అందజేశారు. వైద్య శిబిరంలో బోథ్ మండలం పట్నాపూర్, ఇన్కర్పల్లి, సుర్దాపూర్ మేడిగుడ్ గ్రామల నుంచి దాదాపు 250 మంది ఆదివాసి ప్రజలు పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో డీఎస్పీ జీవన్ రెడ్డి, బూత్ సీఐ ఏ వెంకటేశ్వర్ రావు, ఎస్సై ఎల్ ప్రవీణ్, అడిషనల్ డిఎంఅండ్‌హెచ్ రవీంద్రప్రసాద్, ఏజిపి పంతం శంకర్, డాక్టర్లు శశికాంత్, స్వప్న, మల్లేష్, సచిన్ బాబు, ధ్రువన్ కుమార్, రాహుల్, దినేష్, బోథ్ పీహెచ్సీ వైద్య సిబ్బంది, బోథ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





### మైనార్టీ విద్యా సంస్థల్లో ప్రవేశాల కోసం
# దరఖాస్తుల ఆహ్వానం

**నిర్మల్, మే 14 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని ప్రభుత్వ మైనారిటీ వసతి గృహ విద్యా సంస్థల్లో ప్రవేశాల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో మైనారిటీ విద్యా సంస్థలలో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్లను అధికారులతో కలిసి ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 2025-26 విద్యా సంవత్సరానికి గాను మైనారిటీ వసతి గృహాల్లో 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. 6,7,8వ తరగతుల్లో పరిమిత సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మైనారిటీ వసతి గృహాల్లో అవసరమైన వసతులు, నాణ్యమైన బోధన, రుచికరమైన ఆహారం లభించనున్నాయని, విద్యా సంవత్సరానికి అవసరమయ్యే పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. కార్యక్రమం జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మోహన్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి ఉద్దేశాలను స్పష్టంగా వివరించాలి

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, మే 14 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతిని పకడ్బందీగా నిర్వహించాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం బోరజ్ మండలంలో భూభారతి సదస్సును పరిశీలించారు. మండలంలోని తర్నం, పెండల్‌వాడ గ్రామాల్లో సదస్సులను సందర్శించి అధికారులతో మాట్లాడారు. రైతుల భూముల సమస్యలను పరిష్కరించడానికి కోసం ప్రభుత్వం భూభారతిని అమలు చేస్తుందని, రైతుల వద్ద నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. రైతులకు ఇబ్బంది కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అధికారులు, సిబ్బంది రైతులకు సలహాలు సూచనలు అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట మండల అధికారులు ఉన్నారు.



# ప్రతీ రైతుకు యూనీ కోడ్ కార్డు



**ఇచ్చోడ, మే 14 (ప్రభాత సమాచారం)**

కేంద్ర ప్రభుత్వం దేశంలో ప్రతి పౌరుడికి ఆధార్ కార్డు జారీ చేసిన తరహాలోనే ప్రతి రైతుకు "రైతు విశిష్ట సంఖ్య" ఫార్మర్ యూనీ కోడ్‌ను ఇవ్వాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బుధవారం ఇచ్చోడ మండలంలోని ముక్రా (బి) గ్రామంలో సహాయ వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను అనుసంధానం చేస్తారని, పీఎం కిసాన్, తదితర వ్యవసాయాధారిత కేంద్ర పథకాల వర్తింపులో ఈ కార్డు కీలకపాత్ర వహిస్తుందన్నారు. రైతులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం సూచించిందన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం అమలుకు వ్యవసాయ విస్తరణ అధికారులు నిర్ణీత షెడ్యూల్ మేరకు ఆయా గ్రామాల్లో పర్యటించి రైతుల పేర్లను నమోదు చేస్తున్నట్లు తెలిపారు. రైతు తన ఆధార్ నంబర్‌ను పట్టాదారు పాస్‌పుస్తకం లేదా 1బిని ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. భూమి ఉన్న ప్రతి రైతు తన భూముల వివరాలను ఈ ఫార్మర్ రిజిస్ట్రీలో పొందుపర్చుకుని యాజమాన్య వివరాలను ఆధార్ సంఖ్యతో అనుసంధానం చేస్తే కేంద్ర ప్రభుత్వం దాని ఆధారంగా రైతు విశిష్ట సంఖ్య ఇస్తుందన్నారు. రైతు గుర్తింపు కార్డు కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మారుతి, రైతులు పాల్గొన్నారు.

### అటవీ ప్రాంతాల్లో అభివృద్ధి
# పనులకు చర్యలు తీసుకోవాలి

## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, మే 14 (ప్రభాత సమాచారం)**

అటవీ ప్రాంతాలలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఆర్ఎఫ్ఆర్ (రైట్‌ఫుల్ ఫారెస్ట్ రూల్స్) అమలుపై బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అటవీ, విద్యుత్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ ప్రాంతాలలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. మారుమూల అటవీ, గిరిజన ప్రాంతాలలో రహదారులు, బ్రిడ్జిలు, విద్యుత్ తదితర అభివృద్ధి పనులు చేపట్టేందుకు సంబంధిత అధికారులు అటవీశాఖకు సరైన విధంగా ప్రపోజల్స్ సిద్ధం చేసి పంపించాలని సూచించారు. అభివృద్ధి పనులు చేపట్టాల్సిన ప్రతి శాఖ తమ ప్రపోజల్స్‌ను అటవీశాఖతో సమన్వయం చేసుకుని ముందుగా ఆమోదం పొందాలన్నారు. చేపట్టనున్న అభివృద్ధి ప్రాజెక్టులను త్వరితగతిన అమలు చేసేందుకు కార్యాచరణ రూపొందించుకోవాలని ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలు త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. అటవీశాఖ అవసరమైన మార్గదర్శకాలను సంబంధిత శాఖలకు త్వరితగతిన పంపించాలని కలెక్టర్ సూచించారు. అటవీ సమీప గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా తగిన చర్యలు తీసుకోవడంతో పాటు అటవీ శాఖ అధికారులు సంబంధిత అధికారులు సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి పనులను చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదన పు కలెక్టర్ కిషోర్ కుమార్, సంబంధిత శాఖల అధికా రులు, తదితరులు పాల్గొన్నారు.

# 20న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి




**ఇచ్చోడ, మే 14 (ప్రభాత సమాచారం)**

20న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్లను బుధవారం మండల కేంద్రంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగయ్య ఆవిష్కరించారు. 20న నిర్వహించే సార్వత్రిక సమ్మెలో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను నిర్వహిస్తూ జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా విభజిస్తూ కార్మికులను బానిసలుగా చేస్తున్న కార్మిక చట్టాల మార్పును వెంటనే ఉపసంహరించుకొని, పాత పద్ధతిలో 44 కార్మిక చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటు శక్తులకు దారదత్తం చేయడాన్ని నిరసిస్తూ 20న నిర్వహించనున్న సమ్మెలో కార్మికులు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.





## ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థను
# మరింత బలోపేతం చేయాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, మే 14 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, వార్షిక ఫలితాలలో జిల్లాను రాష్ట్రంలో ముందంజలో ఉంచాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ఇంటర్మీడియట్ విద్యపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ విద్యను మరింత బలోపేతం చేసే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఎస్.ఎస్.సి. ఉత్తీర్ణులైన తరువాత విద్యార్థులకు సరైన మార్గదర్శకం చేయాలని, విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా ఇంటర్మీడియట్, ఐ.టి.ఐ. ఇతర రంగాలలో రాణించే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. జూనియర్ కళాశాలలతో పాటు ఐ.టి.ఐ. లో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని, కళాశాలలలో విద్యార్థుల హాజరు శాతం పెంపొందించాలని తెలిపారు. జిల్లాలోని కోటపల్లి, జైపూర్, దండేపల్లి తాండూర్ మండలాలలో నూతన వసతి గృహాలు మంజూరు అయ్యాయని, జిల్లాలో విద్యార్థులు కళాశాలల్లో చేర్పించేందుకు సంబంధిత అధికారులు, అధ్యాపకుల బృందం సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు కళాశాలల సమయాలకు అనుగుణంగా బస్సులు నడిపించాలని తెలిపారు. జిల్లాలో ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాలు-2025లో 11 వేల 767 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 62.43 శాతంతో 7 వేల 347 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, గత ఫలితాలతో పోల్చితే ఉత్తీర్ణత శాతం మెరుగుపడిందని, వచ్చే సప్లమెంటరీ పరీక్షలకు మరింత ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 2 వేల 22 మంది, ద్వితీయ సంవత్సరంలో 1 వేయి 980 మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారని, 2025-26 సంవత్సరంలో అదనంగా 30 శాతం విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని తెలిపారు. జూనియర్ లెక్చరర్లతో బృందాలు ఏర్పాటు చేసి వారి పరిధిలోని పాఠశాలలలో 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు అవగాహన కల్పించి కళాశాలలో చేర్పించాలని తెలిపారు. సుప్రీంకోర్టు నిబంధ నల ప్రకారం అన్ని జూనియర్ కళాశాలలు 2025 26 సంవత్సరంలో మున్సిపల్ కార్పొరేషన్ / మున్సిపాలిటీ / గ్రామపంచాయతీ లచే జారీ చేయబడిన ఫైర్ సేఫ్టీ, సానిటరీ సర్టిఫికెట్, స్ట్రక్చరల్ సేఫ్టీ-సౌండ్నెస్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని తెలిపారు. జిల్లాలోని మంచిర్యాల, మందమర్రి, కాసిపేట, చెన్నూర్, బెల్లంపల్లి (బాలుర, బాలికల), జైపూర్, జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేటలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1 లక్షా 77 వేల రూపాయల వ్యయంతో 95 అగ్ని నిరోధక వ్యవస్థలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వసతి గృహాల ఏర్పాటుకు సంబంధిత అధికారులు ప్రతిపాదనలు అందించాలని సూచించారు.



## పట్టణ సమగ్రాభివృద్ధే ధ్యేయం

### చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్

**మందమర్రి, మే 14 (ప్రభాత సమాచారం)**
ప్రజా సంక్షేమం, పట్టణ అభి వృద్ధి విషయంలో ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తెలిపారు. పట్టణంలోని 18వ వార్డు గాంధీ నగర్లో రూ. 5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ పాలకవర్గం లేని మందమర్రి మున్సిపాలిటీ అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేస్తానని పేర్కొన్నారు. ఇప్పటికే పట్టణంలోని 24 వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. దాదాపు రూ. 20కోట్లకుపైగా పనులు కొనసాగుతున్నాయని, ఈ పనులు 6 నెలల్లో పూర్తి కావస్తాయన్నారు. కాంట్రాక్టర్లు నాణ్యతతో పనులను చేయాల ని, లేదంటే బిల్లులు నిలిపివేస్తామన్నారు. వార్డు ప్రజలు డ్రైనేజీలు, సెప్టిక్ ట్యాంకు నిర్మించాలని కోరగా మున్సిపల్ కమిషనర్ రాజలింగును సెప్టిక్ ట్యాంకు కోసం స్థలం పరిశీలించాలని సూచించారు. అనంతరం నాయకులు, ప్రజలు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ..**
పేద ఇంటి ఆడపడుచులకు వరం కల్యాణ లక్ష్మి పథకమని అర్హులైన ప్రతి ఒక్కరూ కల్యాణ లక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కోరారు. పట్టణంలోని పలువురికి మంజూరైన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ రవీందర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# సింగరేణి పాఠశాల స్వర్ణోత్సవాలను విజయవంతం చేయాలి




### సింగరేణి సిఅండ్ఎండీ ఎన్ బలరాం

**మందమర్రి, మే 14 (ప్రభాత సమాచారం)**
పట్టణంలో సింగరేణి కార్మికుల పిల్లల విద్యాభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన పాఠశాలను ప్రారంభించి 50 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా జూన్ నెలలో నిర్వహించనున్న పాఠశాల స్వర్ణోత్సవాలను విజయవంతం చేయాలని సింగరేణి సంస్థ చైర్మన్ డైరెక్టర్ బలరాం నాయక్ కోరారు. భద్రాద్రి కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల స్వర్ణోత్సవ లోగోను ఆవిష్కరించి మాట్లాడారు. 1975వ సంవత్సరం జూన్ నెలలో ప్రారంభమైన సింగరేణి ఎయిడెడ్ ఉన్నత పాఠశాల కళ్యాణిఖనీ ఈ సంవత్సరం 2025 జూన్ నాటికి సరిగ్గా 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందన్నారు. పాఠశాలలో ఇప్పటివరకు సుమారు 40 వేలకు పైగా విద్యార్థులు విద్యనభ్యసించి దేశ విదేశాలలో అనేక హోదాల్లో స్థిరపడ్డారని, సింగరేణి సంస్థలో అనేకమంది విద్యార్థులు ఉన్నతాధికారులుగా సేవలందిస్తున్నారని పాఠశాలలో మెరుగైన విద్యాబోధనతోనే అనేకమంది విద్యార్థులు ఉన్నత హోదాల్లో స్థిరపడ్డారని ఆయన గుర్తు చేశారు. పాఠశాలలో విశాలమైన తరగతి గదులు, పది ఎకరాల స్థలంలో ఆట స్థలం, తాగు నీటి సౌకర్యం, ఉచిత మధ్యాహ్న భోజనం, ప్రభుత్వం వారిచే అందిస్తున్న ఉచిత పుస్తకాలు, ఏక రూపదుస్తులు, ఆధునిక వసతులతో కూడిన సైన్స్ ల్యాబ్, డిజిటల్ ల్యాబ్, లైబ్రరీ, చక్కటి వసతులతో కూడిన అత్యాధునిక విద్యాబోధన పాఠశాల ప్రత్యేకతలని ఆయన స్పష్టం చేశారు. సింగరేణి కార్మికుల పిల్లల విద్యాభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన పాఠశాలలో కార్మికుల పిల్లలతో పాటు పరిసర ప్రాంతాల వారి పిల్లలకు ఉచిత విద్యనందించి ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిన ఘనత సింగరేణి పాఠశాలకే దక్కుతుందన్నారు. పాఠశాల స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్న తరుణంలో పాఠశాలను పట్టణ కార్మికుల పిల్లలు, పరిసర ప్రాంతాల ప్రజలు ఆదరించి ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. డైరెక్టర్(పా) వెంకటేశ్వర్లులు పాఠశాల కరస్పాండెంట్ శ్యాంసుందర్, ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులను అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్విసూర్యనారాయణ, డైరెక్టర్ (పా) సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ కే వెంకటేశ్వర్లు, సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి జి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి సునీల్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవు

**బెల్లంపల్లి, మే 14 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి మండలం కన్నాల జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న జర్నలిస్టు కాలనీ స్థలంలో కొద్ది రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు ప్లాటింగ్ చేసి హద్దు రాళ్ళను ఏర్పాటు చేయడంతో బుధవారం రెవెన్యూ అధికారులు తొలగించారు. వివరాల్లోకి వెళితే గత కొన్ని రోజుల కిందట జర్నలిస్టు కాలనీలోని స్థలంలోకొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా సిమెంటు పోల్స్ పాతిస్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నించారు. బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు జర్నలిస్టు కాలనికి వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత తహసిల్దార్, ఆర్డీవో, జిల్లా కలెక్టర్లను విషయాన్ని వివరించి స్థలాన్ని రక్షించి అర్హులైన జర్నలిస్టులకు సంబంధిత స్థలాన్ని కేటాయించాలని కోరుతూ వినతిపత్రాలు అందజేయడం జరిగింది. స్పందించిన బెల్లంపల్లి తహసీల్ జోష్ణ ఆదేశాల మేరకు బెల్లంపల్లి రెవెన్యూ ఆర్ఐ మురళీదర్ రెవెన్యూ సిబ్బంది సహాయంతో స్థలంలో పాతిన సిమెంట్ పోల్స్‌ను తొలగించారు.



ఉన్నతాధికారులు స్థానిక ఎమ్మెల్యే స్పందించి జర్నలిస్టు కాలనీ స్థలాన్ని రక్షించినందుకు బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సదానందం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్ జోష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా హామీ హెచ్చరించారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ నిత్యం ప్రజా సమస్యలను వెలికి తీసుకున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ జర్నలిస్టు కాలనీలో ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## సమస్యలపై తక్షణం స్పందించండి

**ముథోల్, మే 14 (ప్రభాత సమాచారం)**
పోలీస్ స్టేషన్‌లకు వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కారమయ్యేలా స్పందించాలని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు. బైంసా క్యాంపు కార్యాలయంలో బుధవారం గ్రీవెన్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఆ వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్‌ల ఎస్సైలతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు.




## నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు

**కడెం, మే 14 (ప్రభాత సమాచారం)**
కడెం మండలం అల్లంపల్లి పంచాయతీలోని చింతగూడ గ్రామంలో ఎక్సైజ్ అధికారులు నాటు సారా తయారీ స్థావరాలపై దాడులు చేశారు. బుధవారం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి బృందం ఈ దాడులు నిర్వహించి చింతగూడ గ్రామంలోని అజ్మీరా దశరథ్ ఇంట్లో 5 లీటర్ల గుడుంబా, 200 లీటర్ల బెల్లంపాకం స్వాధీనం చేసుకుని, ధ్వంసం చేశామని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. నాటుసారా తయారు చేసినా, విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.



# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

### తరుగు కింద ధాన్యంలో కోత చేయవద్దు - కుమ్రంభీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్, మే 14 (ప్రభాత సమాచారం)**

రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోళ్లు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం పెంచికల్ పేట మండలం ఎల్కపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన యాసంగి వరి ధాన్యం కొనుగోళ్ల కేంద్రాన్ని సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, తేమశాతం తక్కువ ఉన్న ధాన్యా న్ని త్వరగా తూకం వేసి కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. రైస్ మిల్లర్లు తమకు వచ్చిన ధాన్యాన్ని త్వర గా దిగుమతి చేసుకొని వాహనాలను తిరిగి పంపించాలని తెలిపారు. రైతులు ధాన్యంలో తాలు, దుమ్ము లేకుండా నిబంధనల ప్రకా రం నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని తెలిపారు. తూకంలో తరుగు కింద ధాన్యంలో కోత చేయవద్దని, అకాల వర్షాలు, ఎండ తీవ్రత దృష్ట్యా టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని, అవసరమైన గోనె సంచులను సమకూర్చాలని తెలిపారు. ధాన్యం విక్రయించేందుకు కొనుగోళ్ల కేంద్రాలకు వచ్చే రైతులకు తాగునీరు, నీడ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. కొనుగోళ్ల కేంద్రాలలో ధాన్యం తూకం వేయడంలో నిర్వాహకులు జాప్యం చేయకూడదని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. అకాల వర్షాల దృష్ట్యా ధాన్యం కొనుగోళ్లను మరింత వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్ రావు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, సంబంధిత శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



### శిక్షణా తరగతులను
## పరిశీలించిన డీఈవో

**నిర్మల్, మే 14 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని చాణక్య ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ తరగతులను జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు బుధవారం సందర్శించి, ఉపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, వందశాతం హాజరు కావాలని, హాజరు కాని వారిపై చర్యలు తీసుకోబడతాయని సూచించారు. ఉపాధ్యాయులు ఉదయం ఉ. 9.30 ని.లకు హాజరు అయి ఆన్‌లైన్‌లో హాజరు నమోదు చేయాలని, డిఆర్పిలు చెప్పే విషయాలను అవగాహన చేసుకోవాలని, ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సమన్వయ కర్త, కోర్స్ ఇంచార్జి ఎన్.ప్రవీణ్ కుమార్, కోర్స్ ఇంచార్జి విద్యాసాగర్, డిఆర్పిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### నేడు నిర్మల్ నియోజకవర్గ
## స్థాయి సమావేశం



**నిర్మల్, మే 14 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం గురువారం నిర్వహిస్తున్నట్టు డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు తెలిపారు. శ్రీ రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్‌లో మధ్యాహ్నం మూడు గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని, పీసీసీ పరిశీలకులు చంద్రశేఖర్ గౌడ్, అవేజ్‌లు హాజరుకానున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, లైబ్రరీ చైర్మన్, పార్టీ యువజన, మహిళ, రైతు, విద్యార్థి విభాగం, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఓబీసీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, పీసీసీ సభ్యులు, సేవాదళ్ అధ్యక్షులు, పట్టణ, మండలాల అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు మాజీ కౌన్సిలర్‌లు సమావేశానికి హాజరు కావాలని కోరారు.

## యువకుడి ఆత్మహత్య

**ఆసిఫాబాద్, మే 14 (ప్రభాత సమాచారం)**

కడుపు నొప్పిని భరించలేక ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడిన విషాద ఘటన కెరమెరి మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం ప్రకారం, స్థానికంగా నివసించే సండే ఆకాష్ (21) గత కొన్ని రోజులుగా తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. తాజాగా మంగళవారం రాత్రి నొప్పి మళ్లీ అధికమవడంతో తీవ్ర ఒత్తిడికి లోనైన ఆకాష్, బాధను తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే అతన్ని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యానికి ఆసిఫాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు ఎస్ఐ మధుకర్ తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

## లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కుల పంపిణీ



**బెల్లంపల్లి, మే 14 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లిలో 31 మందికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి పంపిణీ చేశారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం బెల్లంపల్లి మండలంలోనీ వివిధ గ్రామాలకు చెందిన 31 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ రూ. 63,103,596/- లక్షల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ... పేదింటి అమ్మాయి వివాహానికి కుటుంబ సభ్యులు తీవ్రంగా శ్రమిస్తారని, వారికి బాసటగా ఉండడానికి ప్రభుత్వం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో హరి కృష్ణ, ఎమ్మార్వో జోష్ణ, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### నిర్మల్ జిల్లా వ్యాప్తంగా
## నారీ శక్తి విస్తృత తనిఖీలు

**నిర్మల్, మే 14 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లాలో శాంతి పద్ధతుల పర్యవేక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో నారిశెట్టిలో భాగంగా విస్తృత తనిఖీలను బుధవారం నిర్వహించారు. బైంసా ఎస్పీ అవినాష్ కుమార్ నిర్మల్ ఎస్పీ రాకేష్ మీనా ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సైలు మహిళా కానిస్టేబుల్ అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు నిర్వహించారు. గుడుంబా విక్రయిస్తున్న స్థావరాలపై దాడులు నిర్వహించి పట్టుకున్నారు. సీటింగ్‌పై అవగాహన కల్పించి ఆర్థిక నేరల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దొంగతనం నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలును వివరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు. మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





### ధాన్యం కొనుగోలు చేయాలని
## రైతుల ఆందోళన

**చెన్నూర్, మే 14 (ప్రభాత సమాచారం)**

ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు అటు ప్రకృతి కన్నెర్ర చేస్తూ నష్టం చేస్తుండగా ఇటు వ్యాపారస్థులు, రైస్ మిల్లర్లు నిలువు దోపిడీకి గురి చేస్తున్నారు. రెంటికి చెడ్డ రేవడిలా తమ పరిస్థితి తయారైందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తు రోడ్డు బాటన పడుతున్నారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలంలోని కిష్టంపేట గ్రామంలో ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని రైతులు చెన్నూరు-మంచిర్యాల జాతీయ ప్రధాన రహదారిపై బుధవారం ధర్నా చేపట్టారు. సన్న ధాన్యం కొనుగోళ్లులో మిల్లర్లు క్వింటాకు సుమారుగా 16 కిలోల వరకు తరుగు తీసేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైస్ మిల్లర్ల దోపిడీని అరికట్టాలని రోడ్డుపై బైటాయించి నినాదాలు చేశారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బందులపాలు చేస్తున్న వ్యాపారస్థులు, రైస్‌మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నా విషయం తెలుసుకున్న చెన్నూరు సీ ఐ దేవేందర్ రావు, ఎస్సై సుబ్బారావు రైతుల వద్దకు చేరుకుని మాట్లాడి ఆందోళనను విరమింపచేశారు. ధర్నాతో రోడ్డుకిరువైపులా వాహనాలు నిలిచిపోయాయి.

## సమాజంలో గౌరవ ప్రదమైనది ఉపాధ్యాయ వృత్తి




**నిర్మల్, మే 14 (ప్రభాత సమాచారం)**

అన్ని ఉద్యోగాల కంటే ఉపాధ్యాయ ఉద్యోగం ఎంతో గౌరవం ఉందని దాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి సీనియర్ జడ్జి రాధిక అన్నారు. బుధవారం నిర్మల్ పట్టణంలోని నారాయణ పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయ శిక్షణ తరగతులను జిల్లా విద్యాధికారి రామారావుతో కలిసి, పరిశీలించి, ఉపాధ్యాయులకు మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఉపాధ్యాయ వృత్తి సమాజంలో చాలా గౌరవ ప్రదమైన వృత్తి అని, ఉపాధ్యాయులు సమాజంలో గౌరవించబడతారని, వారు సమాజ నిర్మాతలు అని తెలిపారు. ఉపాధ్యాయులు సమాజ శ్రేయస్సు కోసం, విద్యార్థినుల భవిష్యత్తు కోసం పొక్సో చట్టం గురించి తెలుసుకోవాలని, ఉపాధ్యాయులకు పొక్సో చట్టం గురించి, చట్టంలోని పలు సెక్షన్స్ గురించి, శిక్షల గురించి వివరించారు. విద్యార్థులకు ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సంఘటనల గురించి వివరిస్తూ, విధ్యార్థినులను అప్రమత్తం చేయాలని, వాటి బారి నుండి ఎలా తప్పించుకోవాలో ఆమె వివరించారు. విద్యార్థినులను చైతన్యవంతులను చేయాలని సూచించారు. ఎఫ్ఏఓ వెంకటరమణారెడ్డి, ఏఎంఓ నర్సయ్య, కోర్స్ ఇంచార్జిలు, డిఆర్‌పిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఎన్టీఆర్ మినీ స్టేడియంలో
## విద్యార్థులకు పండ్ల పంపిణీ

**నిర్మల్, మే 14 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో బుధవారం ఉదయం నిర్వహించిన సమ్మర్ క్యాంపులో పాల్గొంటున్న విద్యార్థులకు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో అరటిపళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, వ్యాయమ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. పిల్లల ఆరోగ్య రీత్యా పండ్ల పంపిణీ కొనసాగుతుందని కమిషనర్ తెలిపారు.





# దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలి

**- దరఖాస్తుల పరిశీలనలో నిర్లక్ష్యం వద్దు - కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**పెంచికల్‌పేట, మే 14 (ప్రభాత సమాచారం)**
భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి దరఖాస్తుదారులకు న్యాయం చేయాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం పెంచికల్‌పేట మండలం బొంబాయిగూడలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సును సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి చట్టంలో నూతన ఆర్ఓఆర్‌లో పొందుపరిచిన అంశాలపై అధికారులు, రైతులు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పెంచికల్‌పేటను పైలెట్ మండలంగా ఎంపిక చేసుకొని గత 12 రోజుల నుండి మండలంలోని వివిధ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని, ఈ సదస్సులలో రైతులు తమ సమస్యలను నిర్ణీత నమూనా ఫారంలో నింపి అందజేస్తున్నారని తెలిపారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణతో రైతులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. భూభారతి చట్టంలోని అంశాలకులోబడి ఆరోపణలకు తావు లేకుండా దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. అనంతరం ఎల్కపల్లి రైతు వేదికలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో పాల్గొని రైతుల సమస్యలను తెలుసుకుని అధికారులకు పలు సూచనలు చేశారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను డెస్క్‌వర్క్ ద్వారా రెవెన్యూ రికార్డులతో దరఖాస్తులు గల వివరాలను సరిచూసి క్షేత్రస్థాయి పరిశీలించాలన్నారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్లు వెంకటేశ్వర్ రావు, కవిత, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## సింగరేణి ఆధ్వర్యంలో
# తేనెటీగల పెంపకంపై శిక్షణ

**మందమర్రి, మే 14 (ప్రభాత సమాచారం)**
కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా ఏరియాలో సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో యువతీ, యువకులకు తేనె తీగల పెంపకంపై శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి కల్పించేలా ప్రోత్సహిస్తుందని సింగరేణి ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాం సుందర్ తెలిపారు. జిఎం కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల పిల్లలు, సింగరేణి ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతాలు, భూ నిర్వాసితులకు, నిరుద్యోగ యువతకు, పరిసర గ్రామాల యువతి యువకులకు, సింగరేణి సేవ సమితి సభ్యులకు, స్వయం ఉపాధి కల్పించేందుకు తేనెటీగల పెంపకంలో శిక్షణను అందించి ప్రోత్సహిఇస్తుందన్నారు. తేనెటీగల పెంపకం వలన పర్యావరణ అభివృద్ధి జరిగి జీవవైవిద్యం, పరాగ సంపర్గానికి దోహదం చేస్తుందన్నారు, అంతే కాకుండా స్థానికులకు స్థిరమైన ఆదాయ వనరును అందిస్తుందని ప్రతి ఒక్కరు శిక్షణ పొంది స్వయం ఉపాధి పొందాలన్నారు. తేనెటీగల పెంపకం శిక్షణ ఉచితంగా ఉంటుందని ఆసక్తి గలవారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తులను జీఎం కార్యాల యంలోని పర్సనల్ డిపార్టుమెంట్ లోని సింగరేణి సేవాసమితి, కమ్యూనికేషన్ సెల్‌లో అందచేయాలన్నారు.

# పెద్దబండ చెక్‌పోస్టును తనిఖీ చేసిన డీఎస్పీ

**బెజ్జూర్, మే 14 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండలంలోని పెద్ద బండ మెయిన్ రోడ్‌లో ఉన్న చెక్‌పోస్ట్‌ను బుధవారం కాగజ్‌నగర్ డీఎస్పీ రామనుజం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, విధి నిర్వహణ పట్ల జాగ్రత్తవహించి బాధ్యతగా ఉండాలని జవాబు దారితనంతో, పారదర్శకతతో నిస్వార్థంగా ప్రజలకు అందుబాటులో ఉంటు సేవ చేయాలని అన్నారు. అంకిత భావంతో విధులు నిర్వహించాలని సూచించారు.



# భూభారతి సదస్సుల్లో స్వీకరించిన భూ సమస్యలు పరిష్కరించాలి



**- 16న కుంటాలలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన**
**- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, మే 14 (ప్రభాత సమాచారం)**
భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూభారతి గ్రామ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కుంటాల తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కుంటాల మండలాన్ని భూభారతి రెవెన్యూ సదస్సులకు పైలట్ మండలంగా ప్రభుత్వం ఎంపిక చేసినట్టు తెలిపారు. ఈ నెల 16న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుంటాల మండలంలో జరగనున్న భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొననున్నట్టు కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు మండలంలోని అన్ని గ్రామాల్లో జరిగిన సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తులు, ఆన్‌లైన్ ప్రక్రియ, సమస్యల పరిష్కారానికి చేపట్టిన చర్యలపై కలెక్టర్ అధికారులు నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు దరఖాస్తు చేసిన సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాలని, నూతన భూభారతి చట్టం మేరకు సమస్యలు తక్షణమే పరిష్కరించాల్సిందిగా సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, బైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, తహసీల్దార్లు కమల్ సింగ్, శ్రీకాంత్, ప్రవీణ్ కుమార్, ఎజాజ్ అహ్మద్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో
# మరో నూతన కోర్సు

**ఆదిలాబాద్, మే 14 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను 1957 ఏప్రిల్ 1న ప్రారంభించారు. అప్పటి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఈ కళాశాల ఎంతో మంది విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్ది ఉన్నత స్థాయికి చేర్చింది. ఆదిలాబాద్ దాని పరిసర ప్రాంతాల్లో ఉన్న విద్యార్థినీ, విద్యార్థులకు విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఆదిలాబాద్ పట్టణం ఉమ్మడి జిల్లాకు ప్రధాన కార్యాలయం, మహారాష్ట్రకు సమీపంలో ఉండటంతో ఇక్కడ బహుభాషా సంస్కృతి సంప్రదాయాలు ఆచారాలకు పుట్టినిల్లు అయింది. తెలుగు, ఉర్దూ, హిందీ భాషతో పాటు లిపి లేని భాషలూ అనేకం ఉన్నాయి. ఈ కళాశాలలో చదివిన విద్యార్థులు వివిధ ఉన్నత పదవులలో దేశ విదేశాలలో వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారు. మరికొందరు రాజకీయాల్లో రాణిస్తున్నారు. మరికొందరు దేశ సేవలో, విదేశాల్లో ఐటీ సంస్థలో పనిచేస్తు ఉన్నత స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు.

తాజాగా విద్యార్థుల కోసం కళాశాలలో మరో నూతన కోర్సును ప్రవేశపెట్టినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.సంగీత తెలిపారు. కళాశాకు బీఎస్సీ హెల్త్ కేర్ మేనెజ్మెంట్ నూతన కోర్సు మంజూరైనట్లు ఆమె తెలిపారు. వైద్య, ఆరోగ్య సేవా రంగంలో ఉపాధి అవకాశాలు విస్తృతమవుతున్న తరుణంలో 60సీట్లతో ప్రభుత్వం ఈ కోర్సును మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. బైపీసీ పూర్తి చేసిన విద్యార్థులు బీఎస్సీ హెల్త్ కేర్ మేనెజ్‌మెంట్‌లో చేరవచ్చున్నారు. దోస్త్ వైబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశం పొందవచ్చున్నారు. ఇతర వివరాలకు కళాశాలలో సంప్రదించాలని సూచించారు. అదే విధంగా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యాను అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని, ఐసిటి, ప్రభావంతమైన బోధనా పద్ధతులను ఉపయోగించి మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన, అభ్యాసన కరదీపికలను అందజేస్తూ, సామర్థ్యాలపై దృష్టి సారించడంతో పాటు కళాశాలలో గ్రంథాలయం, కంప్యూటర్ గదులు, ఇంటర్నెట్ సౌకర్యాలు, ల్యాబ్ రేటరి, క్రీడా మైదానం, జీమ్ సౌకర్యాలు, జాతీయ సేవా పథకం, నేషనల్ క్యాడెట్ కార్ప్స్ ఈ రెండు కార్యక్రమాలు యువత అభివృద్ధి కోసం, జాతి నిర్మాణానికి అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. విద్యార్థుల్లో సృజనాత్మకమైన పఠన అలవాట్లు చేస్తూ విద్యార్థులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.




# ఆదివాసీ నృత్యాలతో మైమరిపించిన కాత్లే శ్రీధర్ బృందం

**ఇచ్చోడ, మే 14 (ప్రభాత సమాచారం)**
తమిళనాడులోని తంజావూరు సౌత్ జోన్ కల్చరల్ సెంటర్ వారు నిర్వహించిన సెలంగై నాదం కార్యక్రమంలో ఆదివాసి నృత్యాలతో అలరించిన ఆదివాసీ కళాకారులు ఈ సందర్భంగా ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ ప్రముఖ ఆదివాసి కళాకారుడు కాత్లే శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి యేటా సౌత్ జోన్ కల్చరల్ సెంటర్ వారు నిర్వహిస్తున్న సెలంగై నాదం అంటే గజ్జల సవ్వడి సంగీతనాదం మరియు చేతివృత్తుల జాతరగా ఈ కార్యక్రమాన్ని గత 1998 నుండి మొదలుకుని 2025 నాటికి 27వ వార్షికోత్సవాలు ప్రత్యేకంగా నిర్వహించారు. సెలంగై నాదం కార్యక్రమంలో దేశానికి సంబంధించిన ప్రతి రాష్ట్రం నుండి అనేక కళారూపాలతో నృత్యాలు చేయగా ఈ ఏటా సరికొత్తగా తెలంగాణ రాష్ట్రం నుండి గుస్సాడీ కొమ్ముకోయ నృత్యాలను చేయడానికి మా ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘానికి పిలుపుమేరకు వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొని అందరినీ మా నృత్యాలతో మైమరిపించి మంచి గుర్తింపు సంపాదించి పెద్దల చేతుల మీదగా పురస్కారాలను అందుకోవడం ఆదివాసీ సంస్కృతి ఇది అని చాటి చెప్పడం జరిగిందనీ ఈ కార్యక్రమానికి మాకు అవకాశం కల్పించిన సౌత్ జోన్ కల్చరల్ సెంటర్ డైరెక్టర్ కేకే గోపాలకృష్ణ గారికి మరియు ప్రోగ్రాం ఇన్చార్జ్ ఏ ఓ శ్రీనివాసన్ ఉమాశంకర్ రాజా, యాజమాన్యానికి



ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కార్యదర్శి కాత్లే ఆనంద్ మాట్లాడుతూ తాము వేసిన ఒక్కొక్క అడుగుకి స్టేజ్ దద్దరిల్లిందని తమిళనాడు మొత్తం ఉర్రూతలూగించామని మా నృత్యాలతో పెద్దల మన్ననలుపొంది తెలంగాణ రాష్ట్రానికి కీర్తిని తీసుకువచ్చామన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ ప్రముఖ ఆదివాసీ కళాకారుడు కాత్లే శ్రీధర్ కార్య దర్శి కాత్లే ఆనంద్ రాము, చిట్టిబాబు సమ్మక్క రాజేంద్ర ప్రసాద్, లింగు జలంధర్ దేవు రావు, పవన్, సందీప్, పవన్, లక్ష్మణ్, చరణ్, ఉదయ్, అక్షయ్ భీంరావు, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు ఉపాధి

**ఆసిఫాబాద్, మే 14 (ప్రభాత సమాచారం)**

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. బుధవారం కెరమెరి మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన రాజీ యువ వికాసం పథకంలో అందిన దరఖాస్తులను పరిశీలించి నివేదికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అర్హత గల ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో నిర్మిస్తున్న నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ప్రక్రియను పరిశీలించి నిర్ణీత గడువులోగా నిర్మాణ పనులు పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. మండలంలో అర్హత గల లబ్ధిదారుల జాబితా పారదర్శకంగా రూపొందించాలని తెలిపారు. మండలంలోని శివగూడ గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులలో భాగంగా మంచినీటి బావి మరమ్మత్తులు, చెక్ డ్యామ్ నిర్మాణం, మిషన్ భగీరథ నీటి సరఫరా పనులను పరిశీలించారు. అనంతరం గ్రామీణ నీటి సరఫరా ఈఈ, మండల ప్రత్యేక అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎ.ఈ. ఈ, ఉపాధి హామీ పథకం ఎ.పి.ఓ. లతో నిర్వహించారు. మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ ద్వారా ప్రతి ఇంటికి నీటి సరఫరా చేయాలని, ప్రత్యామ్నాయ మార్గాలలో చేతిపంపుల మరమ్మతులు, అవసరమైన చోట నీటి రవాణా, భూగర్భ జలాల అభివృద్ధి, ప్రతీ గ్రామంలో సామాజిక ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి తాగునీటి సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.







### పశువుల అక్రమ రవాణా చేస్తే

# కఠిన చర్యలు తప్పవు

**వాంకిడి, మే 14 (ప్రభాత సమాచారం)**

పశువుల అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ సత్యనారాయణ హెచ్చరించారు. బుధవారం వాంకిడిలో చెక్‌పోస్టు ఏర్పాట్లను ఎస్ఐ ప్రశాంత్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బక్రీద్ పండుగ నేపథ్యంలో పశువుల అక్రమ రవాణా కట్టడి చేసేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక చెక్‌పోస్టు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఎవరైనా అనుమతి లేకుండా పశువులను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తిస్తే 100 లేదా పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, అక్రమ రవాణా పేరుతో గొడవలు సృష్టిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు పోలీసులు. పశుసంవర్ధక శాఖ అధికారుల సమన్వయంతో మహారాష్ట్ర నుంచి వచ్చే వాహనాలను తనిఖీ చేస్తామన్నారు.

# మహాసభను జయప్రదం చేయండి



**ఆసిఫాబాద్, మే 14 (ప్రభాత సమాచారం)**

సిపిఐ మండల మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి చిరంజీవి కోరారు. బుధవారం ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధి సందీప్‌నగర్ 1,2 శాఖల మహాసభలను నిర్వహించారు. సందీప్ నగర్-1 శాఖ కార్యదర్శి దివాకర్, సందీప్ నగర్-2 శాఖ కార్యదర్శి గణేష్ జెండా ఆవిష్కరించి శాఖ సభలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ... భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలుగా పేద ప్రజల హక్కుల కోసం, భూమికోసం భుక్తి కోసం పోరాటం చేస్తున్నదన్నారు. ఈనెల 17న నిర్వహించే మహాసభల విజయవంతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు దోన్నాజీ, మండల కౌన్సిల్ సభ్యులు, శాఖ సభ్యులు సిద్దక్క, రాపర్తి భాస్కర్, మహేష్, సంతోష్, షబ్బీర్, సుధాకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### మళ్లీ ఇందిరమ్మ ఇళ్లను

# అడ్డుకున్న అటవీ అధికారులు

**బెజ్జూర్, మే 14 (ప్రభాత సమాచారం)**

ఇందిరమ్మ బెజ్జూర్ రేంజ్ అటవీధికారులు బుధవారం అడ్డుకున్నారు. బెజ్జూరు మండలంలో ప్రభు త్వం ప్రతిష్ఠాత్మకంగా పైలట్ ప్రాజెక్టు కింద సుస్మేర్ గ్రా మాన్ని ఎంపిక చేసి, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు గిరిజ నులు చేపడుతున్నారు. అట్టి పనులను గతంలో అటవీ అధికారులు అడ్డుకున్నారు మళ్ళీ బుధవారం ఫారెస్ట్ బీట్ అధికారులు వెంకటేష్, అనిల్ కుమార్లు గ్రామానికి వెళ్లి ఇందిరమ్మ నల్ల నిర్మాణాలు నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టవద్దని హెచ్చరించారు. అటవీశాఖ అధికారులు ఆదేశాల మేరకు ఇందిరమ్మ నిలిపి వేస్తున్నట్లు మరి తెలిపారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు పనులు చేపట్టకూడదని, ఉత్తర్వులు వచ్చిన తర్వాతనే పనులు చేపట్టాలని వారిని ఆదేశించారు.

# సామర్థ్యం శిక్షణ, అభ్యసన, నైపుణ్య పెంపొందించుకోవాలి



**ఆదిలాబాద్, మే 14 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన చేసే ఉపాధ్యాయులు శిక్షణతో అభ్యాసం నైపుణ్యాలను మరింత పెంపొందించుకొని విద్యార్థులకు మంచి బోధన చేయాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షాక్ అన్నారు. పట్టణంలోని డైట్ కళాశాల, బొక్కలగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల-2లలో బుధవారం ఉపాధ్యాయుల బోధన సామర్థ్యాలు, బోధన నైపుణ్యాలు, విషయ పరిజ్ఞానం, జీవన నైపుణ్యాల పెంపు కొరకై 5 రోజుల జిల్లా స్థాయి వృత్తంతర శిక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ వాటిని సందర్శించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. శిక్షణలో నేర్చుకున్న ఆరు మండలాల ఉపాధ్యాయులను శిక్షణలో నేర్చుకుంటున్న వివిధ అంశాలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. గుణాత్మక విద్య, నైపుణ్యత శిక్షణా తరగతులు పరిశీలించిన ఆయన ఈ నెల 12 నుంచి 17 వరకు 5 రోజులపాటు సాగే ఈ శిక్షణ లో జిల్లా రిసోర్స్ పర్సన్ లు, మండల రిసోర్స్ పర్సన్ లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ శిక్షణ ద్వారా నేర్చుకు న్న వివిధ అంశాలను అనుగుణంగా విద్యార్థులకు పాఠశా లల్లో మంచి విద్యను అందించాలని సూచించారు. శిక్షణలో గైర్హాజర్ అయిన వారికి తప్పనిసరిగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, మొదటి, రెండవ విడతలుగా శిక్షణ ఉంటుందన్నారు. ఆంగ్ల, గణితం సబ్జెక్ట్‌పై విద్యార్థులకు మక్కువ పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డీఈవో శ్రీనివాస్, ఏఎంఓ శ్రీ కాంత్, సుజిత్ ఖాన్, అజయ్, ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలతో అప్రమత్తంగా ఉండాలి

**సిరికొండ, మే 14 (ప్రభాత సమాచారం)**

సైబర్ నేరాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇచ్చోడ సీఐ రాజు అన్నారు. బుధవారం మండలంలోని కుంగూడ పాలవాగు గ్రామంలో పోలీసులు మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో రోజు రోజుకు సైబర్ నేరాల పెరుగుతున్నాయని వాటిపై అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించాలన్నారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి వ్యక్తిగత వివరాలు అడిగితే చెప్పకూడదన్నారు మొబైల్ యాప్ ద్వారా ఎలాంటి లోన్స్ తీసుకోకూడదన్నా రు. యువత మత్తు అలవాట్లుకు దూరంగా ఉండాలన్నారు. రోడ్డు భద్రతాపై ప్రతి ఒక్కరూ వాహనాలను నడపాలన్నారు. డ్రగ్స్‌కు అలవాటుకి దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీ సాయి, గ్రామ పెద్దలు యూత్ యువకులు మహిళలు యువతులు కానిస్టేబుల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అకాల వర్షం.. అన్నదాతలకు కష్టం

**దహెగాం, మే 14 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని పలు ప్రాంతాల్లో బుధవారం తెల్లవారుజామున కురిసిన అకాల వర్షంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దహెగాం, పెంచికల్‌పేట్‌తో పాటు గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన వరిధాన్యాన్ని కాపాడుకునేందుకు టార్పాలిన్లు కప్పారు. వర్షం తగ్గిన తర్వాత తడిసిన ధాన్యాన్ని మళ్లీ ఆరబోశారు. అకాల వర్షాలతో ధాన్యం తడిస్తే రెక్కల కష్టం వృథా అవుతుందని, కాంటా పూర్తయినా అధికారులు మిల్లులకు తరలించడం లేదని ఆరోపించారు.







### సబ్‌స్టేషన్‌లోకి

# చొరబడ్డ ఎలుగుబంటి

**జన్నారం, మే 14 (ప్రభాత సమాచారం)**

మండలంలోని కవ్వాల్ పులుల అభయారణ్యంలోని ఎలుగుబంట్లు జనావాసాల్లో సంచరిస్తుండడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. బుధవారం తెల్లవారు జామున జన్నారం జింకల పార్కుకు సమీపంలో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్‌లోని ఎలుగుబంటి చొరబడటంతో సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. కొద్దిసేపటి తర్వాత అది బయటికి వెళ్లిపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. వారం రోజులుగా మండలంలోని జువ్విగూడ, పైడిపెల్లి, జింకలపార్కు సమీపంలో ఎలుగుబంట్లు రోడ్ల వెంట కనిపిస్తున్నాయని పలువురు పేర్కొన్నారు. ఈ ప్రాంతాల గుండా రాత్రి వేళ ప్రయాణం చేసేవారు అప్ర మత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

### మహారాష్ట్ర వడ్లు

# మన సెంటర్లకు రావద్దు

**కోటపల్లి, మే 14 (ప్రభాత సమాచారం)**

కోటపల్లి మండలం మహా రాష్ట్ర వడ్లు మన సెంటర్లకు రావద్దని కోటపల్లి తహసీల్దార్ రాఘవేంద్ర రావు అన్నారు. బుధవారం మహారాష్ట్ర సరిహద్దు ప్రాం తాల్లో ఉన్న చెక్ పోస్ట్ ను వడ్లకొనుగోలు కేంద్రాల గ్రామాలు రాపానపల్లి దేవులవాడ, కొల్లూర్ పారుపల్లి తదితర గ్రామాలలో పర్యటించి వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి వడ్లు త్వరతగా సెంటర్లకు తీసుకుని రావాలని రైతులకు సూచించారు. వర్ష సూచనలు ఉన్నందున వడ్లు తడవకుండా సెంటర్‌లలో కంటా చేయించుకోవాలన్నారు. కొనుగోలు నిర్వాహకులకు సూచనలు చేశారు. ఎట్టి పరిస్థితిలోనూ మహారాష్ట్ర వడ్లు మన సెంటర్‌లలోకి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

### పోడు భూములు సాగు చేస్తున్న పేదల
# సమస్యలను పరిష్కారిస్తా

**బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి**



**తాండూర్, మే 14 (ప్రభాత సమాచారం)**

ఎన్నో ఏళ్లుగా పోడు భూములు సాగు చేసుకుంటున్న వారి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు. ఇటీవల అటవీ శాఖ అధికారులు పలు గ్రామాల్లో పర్యటిస్తూ హక్కు పత్రాలు లేకుండా పోడు భూములు సాగు చేయొద్దని, చేస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరిస్తున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి, పార్టీ నాయకులు ఈ విషయాన్ని బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి మాదారం గ్రామ పంచాయతీ పరిధిలోని పోచంపల్లి గ్రామానికి స్వయంగా వచ్చి పోడు భూములు సాగు చేసు కుంటున్నా వారిని కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నో ఏళ్లుగా తాము పోడు భూములు సాగు చేసుకుం టున్నామన్నారు. ఇప్పుడు అటవీ అధికారులు వచ్చి భూము లు సాగు చేసుకోవద్దని, సాగు చేసుకుంటే కేసు నమోదు చేస్తామని హెచ్చరిస్తున్నారని ఎమ్మెల్యేకు మొర పెట్టుకున్నారు. వెంటనే ఎమ్మెల్యే అటవీశాఖ ఉన్నత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. పోడు భూములను సాగు చేసుకుంటున్న వారిని ఇబ్బందులు గురి చేయొద్దని, ప్రభుత్వం, అటవీ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానని అక్కడికి వచ్చిన అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ అధికారి తిరుపతి, బీట్ ఆఫీసర్లకు సూచించారు. దీంతో ఎమ్మెల్యే భూములు సాగు చేసుకుంటున్నా వారికి భరోసాల్పించారు. పోడు భూములు సాగు చేసుకుంటున్న వారి సమస్యను ప్రభుత్వం అటవీ శాఖ ఉన్నత అధికార దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని గ్రామస్తులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట ఎంపీడీవో శ్రీనివాస్, సిఐ కుమారస్వామి నాయకులు ఎండి ఈసా, మహేందర్ రావు, సిరంగి శంకర్, పేరం శ్రీనివాస్ బానయ్య, కాపర్తి సుభాష్, పుట్ట శ్రీనివాస్, భాస్కర్ గౌడ్, మోమిన్ అలీ, తదితరులు ఉన్నారు. కాగా కొత్తపల్లి బీట్‌పరిధిలో పోడు పత్రాలు లేకుండా భూములు సాగు చేస్తున్న వృత్తులను అటవీ శాఖ అధికారులు అడ్డుకున్నారు. హక్కు పత్రాలు లేకుండా భూమి సాగు చేస్తే ఊరుకునేది లేదని తాండూర్ సెక్షన్ అటవీ శాఖ అధికారి సువర్ణ తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సాగుకు అనుమతి పత్రాలు ఉంటే తమకు ఎటువంటి అభ్యంతరం లేదని స్పష్టం చేవారు.

## అధికారుల ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

**ఆదిలాబాద్, మే 14 (ప్రభాత సమాచారం)**

సర్వసాధారణంగా ప్రజాప్రతినిధులకు, నాయకుల చిత్ర పటాలకు పాలాభిషేకం చేయడం ఎక్కడైన చూశాం, కానీ ఆదిలాబాద్ జిల్లాలో మాత్రం అధికారుల ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు మేడిగూడ గ్రామస్తులు. సాత్నాల మండలంలోని పలు గ్రామాల రైతులు పం డించిన జొన్న పంటను అమ్ముకోవడానికి జైనథ్ మార్కెట్ యార్డ్‌కు వెళ్లాలంటే రోడ్డు సౌకర్యం సరిగ్గా లేదు. ఈ నేపథ్యంలో గ్రామంలోని జొన్నల కొనుగోలు ఏర్పాటు చేయాలని ఇటీవల కలెక్టర్‌తో పాటు పలువురు అధికారులకు విన్నవించారు. దీంతో గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు సహకరించిన ప్రభుత్వ కార్యదర్శి దివ్య దేవరాజన్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామల దేవి ఫ్లెక్సీలకు గ్రామస్తులు బుధవారం క్షీరాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.



## పాన్‌షాప్‌లో గంజాయి.. యువకుడిపై కేసు నమోదు



**ఆదిలాబాద్, మే 14 (ప్రభాత సమాచారం)**

అదిలాబాద్ పట్టణం తిర్పెల్లిలోని పాన్ షాప్‌లో గంజాయి చిన్న చిన్న ప్యాకెట్లు చేసుకుంటూ అమ్ముతున్న యువకుడిపై కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. తిర్పెల్లికి చెందిన షేక్ నౌషద్ గత కొన్ని నెలల నుంచి మహారాష్ట్ర లోని కిన్వాట్‌కు చెందిన ఖుర్బాన్ నుంచి ఎండిన గంజాయిను తక్కువ ధరకు కొనుగోలు చేసి వాటిని చిన్న ప్యాకెట్లుగా చేసు కుంటూ ప్రజలకు ఎక్కువ ధరకు అమ్ముతున్నాడు. ఖానాపూర్ చెరువు కట్టవద్ద గంజాయి తాగుతున్న షేక్ నౌషద్ అదుపులోకి తీసుకుని విచారించగా దందా బైట పడింది. ఆయనకు గంజాయి నిర్ధారణ పరీక్ష చేయగా అందులో పాజిటివ్ వచ్చిందన్నారు. అతనిపై కేసు చేసినట్లు సీఐ తెలిపారు.

## బాధితులకు అండగా భరోసా కేంద్రం

- కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు
- 8 మంది బాధితులకు రూ.5 వేల చెక్కుల అందజేత



**ఆసిఫాబాద్, మే 14 (ప్రభాత సమాచారం)**

బాధిత మహిళలు, పిల్లలకు అండగా భరోసా కేంద్రాలు సేవలు అందిస్తున్నాయని ఎస్పీ డీవీ శ్రీనివాసరావు అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం ఉమెన్ సేఫ్టీ వింగ్ ద్వారా మంజూరైన నిధులను 8 మంది బాధిత మహిళలకు రూ.5 వేల చొప్పున ఎస్పీ చెక్కు లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. లైంగిక దాడికి గురైన మహిళలు, బాలికలకు అండగా భరోసా సిబ్బంది పనిచేస్తున్నారని, భరోసా ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్లు చెప్పారు. భరోసా సెంటర్ ద్వారా పోలీస్ సేవలు, కౌన్సిలింగ్, వైద్య, ఉచిత న్యాయ సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఎవరైనా బాధితులు ఉంటే 8712670561 ఫోన్ నెంబర్ లేదా 100 కాల్ చేసి భరోసా కేంద్రాన్ని సంప్రదించగలరని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ప్రభాకర రావు, భరోసా సెంటర్ ఇన్చార్జి మహిళా ఎస్సై తిరుమల తదితరులు ఉన్నారు.



### మతిస్థిమితం లేని
## యువకుడికి ఆపన్నహస్తం

**మానవత్వం చాటుకున్న వెడ్మ ఫౌండేషన్**

**ఉట్నూర్, మే 14 (ప్రభాత సమాచారం)**

గత కొంత కాలంగా మతిస్థిమితం లేక రోడ్డు పక్కన దుర్భర పరిస్థితిల్లో ఉన్న యువకుడిని గుర్తించిన వెడ్మ ఫాండేషన్ ఆపన్న హస్తం అందించింది. ఉట్నూర్ కు సమీపంలో ఆదిలాబాద్ వెళ్లే రహదారిలో ఒక యువకుడు మతి స్థిమితం లేకుండా రోడ్డు పక్కన ఉన్న పందిరి కింద గత కొంత కాలంగా తిండి తిప్పలు లేకుండా ఉన్నాడు. బట్టలు మాసిపోయి, జుట్టు పెరిగిపోయి ఉన్న యువకుడిని బుధవారం రహదారి గుండా వెళ్తున్న వెడ్మ ఫాండేషన్ ప్రతినిధి జె.కృష్ణ గుర్తించి అతడికి కటింగ్ చేయించి స్నానం చేయించారు. కొత్త బట్టలు తొడిగించి సురక్షిత ప్రాంతానికి తరలించి ఔదార్యాన్ని చాటుకొన్నారు. స్వచ్ఛంద సేవలు అందిస్తూ పేదలను ఆదుకొంటున్న వెడ్మ ఫాండేషన్‌ను ప్రజలు అభినందిస్తున్నారు.



# అడవి నుంచి ఏఐ వైపు అడుగులు

**పుస్తకాన్ని ఆవిష్కరించిన ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్, మే 14 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ ఉపాధ్యాయుడు తొడసం కైలాస్ విద్యార్థులకు ఆధునిక పరిజ్ఞానాన్ని అంది స్తూ విద్యాబోధన చేయడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. తన గొండి మాతృ భాష అభివృద్ధికి కైలాష్ చేస్తున్న కృషిని దేశ ప్రధాని మెచ్చే స్థాయికి ఎదగడం జిల్లాకే గర్వకారణమన్నారు. తుడసం కైలాస్ తన జీవిత గాథకు సంబంధించిన స్వీయ ఆత్మకథను ఇంగ్లీష్‌లో From Forest Land to AI world పేరుతో, తెలుగు భాషాలో 'అడవి నుంచి ఏఐ వైపునకు అడుగులు' అనే పుస్తకాన్ని రచించారు. ఈ పుస్తకాన్ని ఆదిలాబాద్ డైట్ కళాశాలలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం ఆవిష్కరించారు. ఈ పుస్తకంలో తన అమ్మతో తునికి ఆకులు తెంపడానికి అడవికి వెళ్లి న జ్ఞాపకాలు, తన తండ్రితో అన్నయ, తమ్ముడి తో కలిసి అడవికి పొయ్యిల కట్టెలు, వడ్రంగి పనికి వచ్చే కట్టెలను తేవడానికి అడవికి వెళ్లిన జ్ఞాపకాలు, తన చెల్లెలితో ఇప్ప పువ్వు, ఇప్ప పరక సేకరించడానికి అడవికి వెళ్లిన జ్ఞాపకాలు, తాను పశువులకు కాపరిగా ఉన్నప్పుడు ఎదుర్కొన్న కష్టాలను పొందుపర్చారు. తన



జీవితంలో ఏవిధంగా కష్టపడి ఉపాధ్యాయ వృత్తిలో చేరి అనుభవించిన కష్టాలను, అనుభవాలను, విద్యార్థులకు సాంకేతిక విద్యను అందిస్తూనే, కంప్యూటర్, ఏఐ టెక్నాలజీ నేర్చుకొని తన మాతృ భాష పరిరక్షణ కోసం పుస్తకాలు రాస్తూ పాటలు పాడించ డం, వార్తలు చదివించి దేశ ప్రధాని మెచ్చుకునే స్థాయికి ఎదిగిన విధానాన్ని ఈ పుస్త కంలో ప్రస్తావించారు. ఈ పుస్తకాన్ని సైతం కైలాస్ ఏఐ టెక్నాలజీ ఉపయోగించి కవర్ పేజీ డిజైన్‌తోపాటు మైండ్ మ్యాపింగ్ తయారు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డైట్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ డా.కోల కిరణ్ కుమార్, సుజాత్ ఖాన్, శ్రీకాంత్ గౌడ్, రఘునాథ్, ఉపాధ్యాయులు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడారి దేశంలో నిర్మల్ జిల్లా కార్మికుడి కష్టాలు

## స్వగ్రామానికి రప్పించాలంటూ కుటుంబ సభ్యుల వేడుకోలు

**నిర్మల్, మే 14 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ పట్టణంలోని శాస్త్రీనగర్‌కు చెందిన అంకం సుధీర్ కుమార్ 2023లో సౌదీకి వెళ్లి ఆరంకో కంపెనీలో ఫోర్మెన్ విధుల్లో చేరాడు. 15 నెలల తర్వాత వీసా గడువు ముగిసింది. సదరు కంపెనీ యాజమాన్యం గడువును పునరుద్ధరించలేకపోవడంతో విధులకు వెళ్లలేక, ఇంటికి తిరిగి రాలేక తాను ఉంటున్న గదిలోనే సతమతమవుతున్నాడు. ప్రభుత్వం స్పందించి వెంటనే ఇండియాకు రప్పించేలా కృషి చేయాలని బాధితుని భార్య అంకంవాణి, తల్లి సుజాత బుధవారం కలెక్టర్‌లోని గల్ఫ్ ప్రజావాణిలో దరఖాస్తు సమర్పించారు. గల్ఫ్ ఎన్నారై రాష్ట్ర అడ్వైజరీ కమిటీ సభ్యులు స్వదేశ్ పరికిపండ్లను కూడా కలిసి సుధీర్ కుమార్ ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ సమస్యను రాష్ట్ర కమిటీ, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సుధీరు ఇండియాకు రప్పించేలా కృషి చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.




## సరస్వతీ పుష్కరాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు



**మంచిర్యాల, మే 14 (ప్రభాత సమాచారం)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో నిర్వహించనున్న సరస్వతీ పుష్కరాలకు టీజీఎస్ ఆర్టీసీ సన్నద్ధమవుతోంది. పుష్కర స్నానాలకు కాళేశ్వరానికి వెళ్లే భక్తులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు చర్యలు చేపట్టింది. నేటి నుంచి 26వరకు ప్రత్యేక సర్వీసులు నడిపేందుకు ఏర్పాట్లు చేసింది. మంచిర్యాల, చెన్నూర్ నుంచి కాళేశ్వరం వంకు రోజూ 30 ప్రత్యేక బస్సులు నడిపేలా కార్యాచరణ రూపొందించింది. హైదరాబాద్ నుంచి మంచిర్యాల రైల్వేస్టేషన్కు చేరుకునే వీలుంది. ఆదిలాబాద్, నిర్మల్ ఇతర ప్రాంతాల నుంచి మంచిర్యాల మీదుగా వెళ్లే ప్రయాణికులతో రద్దీ పెరిగే అవకాశాలున్నట్లు ఆర్టీసీ అధికారులు అంచనా వేస్తున్నారు.

## గాంధీనగర్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్



**సోన్, మే 14 (ప్రభాత సమాచారం)**

మండలంలోని గాంధీనగర్‌లో బుధవారం కమ్యునిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. సరైన ధ్రువపత్రాలులేని 102 బైక్‌లు, మూడు ఆటోలను స్వాధీనం చేసుకుని ధ్రువపత్రాలు చూపించి తీసుకు వెళ్లాలని సూచించారు. వాహనదారులు రోడ్డు నియమాలు పాటించాలని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. సైబర్ క్రైమ్ బారిన పడవద్దని, అపరిచితుల నుంచి వచ్చే ఫోన్‌లకు స్పందించవద్దని, వ్యక్తిగత సమాచారం చెప్పవద్దని సూచించారు. సోన్ సీఐ గోవర్ధన్ రెడ్డి, ఎస్సైలు గోపి, సుప్రియ, అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

## శంభాజీ మహరాజ్ జయంతి

**వాంకిడి, మే 14 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో బుధవారం ఛత్రపతి శంభాజీ మహరాజ్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బీఎస్ఐ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహోల్కర్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహరాజ్ వారసుడిగా మరాఠా సామ్రాజ్యానికి రెండో ఛత్రపతి రాజుగా శంభాజీ మహరాజ్ గొప్ప ఖ్యాతిని సంపాదించారన్నారు. దక్షణాది రాష్ట్రాల్లో మొఘల్ సామ్రాజ్యాన్ని విస్తరించకుండా ఆపగలిగిన మహా వీరుడని కొనియాడారు. కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా ఇన్చార్జి దుర్గం సందీప్, బీఎస్ఎస్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వినేష్, అంబేద్కర్ సంఘం నాయకులు శ్యాంరావు, ప్రతాప్, బల్వంత్, కిషన్, మనోజ్, సురేందర్, స్వాగత్ తదితరులు పాల్గొన్నారు.



## 16న పెంచికల్‌పేట్‌కు మంత్రి 'పొంగులేటి' రాక



**పెంచికల్‌పేట్, మే 14 (ప్రభాత సమాచారం)**

పెంచికల్‌పేట్ మండలానికి ఈ నెల 16న రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రానున్నారని ఎమ్మెల్సీ దండె విఠల్ తెలిపారు. మండల కేంద్రంలో సభాస్థలిని బుధవారం ఆయన పరిశీలించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణకు పైలట్ ప్రాజెక్టు కింద పెంచికల్పేట్ మండలాన్ని ఎంపిక చేసిన నేపథ్యంలో ఈ నెల 16న మంత్రి స్థానిక రైతులతో ముచ్చటిస్తారని తెలిపారు. స్థానిక కాంగ్రెస్ నేతలకు దిశానిర్దేశం చేశారు. అంతకుముందు హెలిప్యాడ్, సభాస్థలాన్ని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే, సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డీఎస్పీ శ్రీనివాస్, తహసీల్దార్ వెంకటేశ్వర్రావు, ఎంపీడీవో అల్బర్ట్ తదితరులు పరిశీలించారు.

## బంద్‌ను విజయవంతం చేయాలి



**లక్ష్మణచాంద, మే 14 (ప్రభాత సమాచారం)**

గ్రామీణ బంద్ సక్సెస్ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కనకాపూర్ గ్రామంలో కేఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. మే 20న కార్మిక వర్గం నిర్వహిస్తున్న జాతీయ సార్వత్రిక సమ్మెలో ఎస్కేయం ప్రజాసంఘాలు పాల్గొంటున్నాయని చెప్పారు. ఉపాధి హామీ పని దినాలను సగానికి తగ్గించిన కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కూలీలు ఐక్యంగా గ్రామీణ సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని తెలిపారు. వీటిలో పార్లమెంట్లో చట్టం చేసి వ్యవసాయ కూలీలకు ఉపాధిహామీలో రోజు కూలీ రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు రాఘవులు, పద్మ, జిల్లా అధ్యక్షుడు తిరుపతి, ప్రధాన కార్యదర్శి కుమార్, మంచిర్యాల జిల్లా కార్యదర్శి అశోక్, కామారెడ్డి జిల్లా కార్యదర్శి నరసింహ, నిర్మల్ జిల్లా సహాయ కార్యదర్శి మురళీమోహన్, మంచిర్యాల జిల్లా నాయకులు బుచ్చయ్య, నిర్మల్ జిల్లా నాయకులు గంగారం పాల్గొన్నారు.

## సిబిల్ స్కోర్ పరిశీలన పూర్తి చేయాలి



**మంచిర్యాల, మే 14 (ప్రభాత సమాచారం)**

రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుదారుల సిబిల్ స్కోర్ పరిశీలన ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని షెడ్యూల్డ్ కు లాల సహకార సంస్థ ఈడీ చాతరాజుల దుర్గాప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేషన్, హాజీపూర్ మండల బ్యాంక్ మేనేజర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖల అధికారులు, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ తిరుపతితో సమావేశం అయ్యారు. ఈడీ మాట్లాడుతూ అభ్యర్థుల సిబిల్ స్కోర్ పరిశీలన రెండు రోజుల్లో పూర్తి చేసి ఈ నెల 17లోపు వివరాలు అందించాలన్నారు. జిల్లావ్యాప్తంగా 40,270 దరఖాస్తులు సిబిల్ పరిశీలన కోసం పంపించినట్లు తెలిపారు.

## బైకును ఢీకొన్న అడవి పంది

**రామకృష్ణాపూర్, మే 14 (ప్రభాత సమాచారం)**

అడవి పంది ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో బుధవారం సింగరేణి కార్మికునికి గాయాలు కాగా, అదే ప్రమాదంలో అడవి పంది మృతి చెందింది. ఈ ఘటన రామకృష్ణాపూర్ ఆర్కే-1 సింగరేణి రెస్క్యూ స్టేషన్ సమీపంలో జరిగింది. పట్టణంలోని కాకతీయ కాలనికి చెందిన ఎన్. శ్రీనివాస్ అనే సింగరేణి కార్మికుడు కైరిగూడా ఉపరితల గనిలో విధులు నిర్వహించుకొని తిరిగి ఇంటికి ద్విచక్రవాహనంపై వస్తున్న సమయంలో ఆర్కే-1 సింగరేణి రెస్క్యూ స్టేషన్ సమీపంలోకి రాగానే అడవి పంది వేగంగా వచ్చి తన ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో కార్మికునికి తీవ్ర గాయాలయ్యాయి. వేగంగా ఢీకొట్టడంతో అడవి పందిని అక్కడికక్కడే మృతిచెందింది. తీవ్రగాయాలైన కార్మికున్ని సింగరేణి అబ్బులెన్స్‌లో పట్టణంలోని ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లగా మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలించారు.



## సమస్యల పరిష్కారానికి కృషి



**బెజ్జూర్, మే 14 (ప్రభాత సమాచారం)**

ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. మండలంలోని మర్దిడి గ్రామంలో బుధవారం పోతేపల్లికి చెందిన రౌతు మల్లేశ్‌కు రూ.60వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సిర్పూర్ నియోజకవర్గం దినదినాభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్రంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం, సన్నబియ్యం పథకాలు విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. బెజ్జూర్ మండలంలో దాదాపు రూ.కోటికి పైగా నిధులతో సీసీరోడ్లు నిర్మించామన్నారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ సిడాం గణపతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ శ్రీవర్ధన్, మండల అధ్యక్షుడు శంకర్, నాయకులు జగ్గయ్య గౌడ్, విశ్వేశ్వర్, రాజన్న, సురేశ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయులు విద్యా బోధన మెరుగుపర్చుకోవాలి

### డీఈవో యాదయ్య



**ఆసిఫాబాద్, మే 14 (ప్రభాత సమాచారం)**

ఉపాధ్యాయులు విద్యా బోధనను మెరుగుపర్చుకోవాలని డీఈవో యాదయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఐదు రోజుల శిక్షణ కార్యక్రమానికి బుధవారం హాజరయ్యారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. డీఈవో మాట్లాడుతూ టీచర్లు క్రమం తప్పకుండా ఐదు రోజులపాటు శిక్షణకు హాజరు కావాలన్నారు. జిల్లా రిసోర్స్‌పర్సన్లు చెప్పే అంశాలను పాఠశాలల్లో కొనసాగించాలని సూచించారు. అభ్యసన సామగ్రిని వినియోగించి బోధన చేయాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఏఐ ద్వారా విద్యాబోధన ప్రారంభిస్తున్నామ ని, ఉపాధ్యాయులు అందుకు అనుగుణంగా పాఠ్యప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెంచేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ శ్రీనివాస్, అబిద్ అలీ, ఎంఈవో సుభాష్ పాల్గొన్నారు.



# రామ్ చరణ్ 'పెద్ది' హవా

రామ్ చరణ్ నటిస్తున్న 'పెద్ది' సినిమాపై అంచనాలు ఏ రేంజ్ లో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇక సినిమా హైప్ వైడ్ గా గట్టిగానే పెరుగుతోంది. బుచ్చిబాబు సానా డైరెక్షన్‌లో మైత్రి మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్ నిర్మిస్తున్న ఈ మాగ్నమ్ ఓపస్, స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతోంది. ఇక సినిమా వచ్చే ఏడాది మార్చి 27 విడుదల కానుంది. 'పెద్ది' ఫస్ట్ షాట్ గ్లింప్స్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. ముఖ్యంగా గ్లింప్స్ చివరిలో రామ్ చరణ్ వేసిన క్రికెట్ షాట్ అభిమానులను ఎంతగానో ఆకర్షించింది. ఈ సినిమా కోసం అభిమానుల ఆసక్తి రోజురోజుకూ పెరుగుతోంది. ఇక లండన్‌లో రామ్ చరణ్ క్రేజ్ మరోసారి హైలెట్ అయ్యింది. మే 14న మేడమ్ టుస్సాడ్స్‌లో తన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం తర్వాత, రామ్ చరణ్ అభిమానులను కలిశాడు. అభిమానులు అతనికి 'పెద్ది' కస్టమైజ్డ్ బ్యాట్‌ను గిఫ్ట్‌గా ఇచ్చారు. ఈ ఇంటర్నేషనల్ స్టైల్ ఇంగ్లీష్ విల్లో బ్యాట్‌ను కస్టమైజ్ చేయడానికి భారీ ఖర్చు అవుతుంది, కానీ 'పెద్ది' సినిమా పట్ల అభిమానుల ఉత్సాహం ఈ గిఫ్ట్‌ను మరింత ప్రత్యేకంగా మార్చింది. రామ్ చరణ్ అభిమానులకు ధన్యవాదాలు తెలిపాడు. అలాగే 'పెద్ది' సినిమా తన 'రంగస్థలం' కంటే భారీగా ఉంటుందని చెప్పి వారి ఆసక్తిని మరింత పెంచాడు. 'రంగస్థలం' 2018లో రూ.216 కోట్ల గ్రాస్ సాధించి, రామ్ చరణ్ కెరీర్‌లో ఒక బిగ్ హిట్ గా నిలిచింది. ఈ నేపథ్యంలో 'పెద్ది' సినిమా ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందనే దానిపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. గ్లింప్స్‌లో చూపించిన క్రికెట్ షాట్ అభిమానులను ఆకట్టుకోవడమే కాకుండా, క్రికెటర్లను కూడా ఆకర్షించింది. కొందరు క్రికెటర్లు ఈ షాట్‌ను రీక్రియేట్ చేసి సోషల్ మీడియాలో షేర్ చేశారు, ఇది సినిమా క్రేజ్‌ను మరింత పెంచింది. ఈ గ్లింప్స్ యూట్యూబ్‌లో 24 గంటల్లో 2 మిలియన్ వ్యూస్ సాధించి సెట్ చేసింది.

# 'కింగ్‌డమ్' వాయిదా..



విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి
దర్శకత్వంలో రానున్న చిత్రం 'కింగ్‌డమ్' మే 30న విడుదల
కావాల్సిన ఈ సినిమా తాజాగా వాయిదా పడింది. దీన్ని జులై
4న విడుదల చేయనున్నట్లు టీమ్ తెలిపింది. ఈమేరకు ఓ
నోట్‌ను పంచుకుంది. "అనుకున్న సమయానికి సినిమాను
రిలీజ్ చేయాలని ఎంతో ప్రయత్నించాం. కానీ, ప్రస్తుతం
దేశంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా దీన్ని వాయిదా
వేస్తున్నాం. ఇలాంటి సమయంలో ప్రచారాలు, సెలబ్రేషన్స్
అంటూ సందడి చేయకూడదు. అందుకే మేం సినిమా జులై 4న
ప్రపంచవ్యాప్తంగా మీ ముందుకు తీసుకురానున్నాం. మీ
అందరూ సహకరిస్తారని ఆశిస్తున్నాం" అని టీమ్ తెలిపింది.
మొదట ఈ సినిమాను మార్చిలో విడుదల చేయాలని
భావించారు. మే 30కు వాయిదా పడింది. ఇప్పుడు మరోసారి
జులై 4కు వెళ్లింది. విజయ్ సరసన భాగ్యశ్రీ బోర్సే నటిస్తున్న ఈ
సినిమాలోని పాటలు ప్రేక్షకాదరణను సొంతం
చేసుకుంటున్నాయి. ఇటీవలే ఇందులో 'హృదయం లోపల'
అంటూ సాగే పాటని విడుదల చేయగా సోషల్ మీడియాలో
సంచలనం సృష్టించింది. పాన్ ఇండియా స్థాయిలో విడుదల
కానున్న 'కింగ్‌డమ్'లో విజయ్ దేవరకొండ గూఢచారిగా
కనిపించనున్నారు.

# బాలయ్య కొత్త ఆయుధం రెడీ..



నందమూరి బాలకృష్ణ , బోయపాటి శ్రీను కాంబినేషన్ అంటేనే ఫ్యాన్స్ లో పీక్ లెవెల్ క్రేజ్ ఉంటుంది. ఇక ఈ పవర్‌ఫుల్ కాంబోలో వస్తున్న పాన్ ఇండియా సీక్వెల్ 'అఖండ 2' పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ చివరి దశకు చేరుకుంది. అయితే వీలైనంత త్వరగా ఈ సినిమా షూటింగ్ పూర్తి చేయాలని మూవీ టీమ్ గట్టిగా శ్రమిస్తోంది. అయితే ఈ సినిమా గురించి తాజా ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ ఒకటి సినీ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. బాలకృష్ణ - బోయపాటి చిత్రాల్లో ఆయుధాలకు ఉండే స్పెషలిటీ తెలిసిందే. వీరిద్దరి కాంబినేషన్లో వచ్చిన సినిమాల్లో యాక్షన్ సీన్స్ లో కనిపించే ఆయుధాల డిజైన్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ముఖ్యంగా 'అఖండ' ఫస్ట్ పార్ట్‌లో బాలయ్య అఘోర గెటప్ లోని త్రిశూలం చూసి ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఇప్పుడు, ఆ మాజికల్ వెపన్ ని మరింత పవర్‌ఫుల్ వెర్షన్ లోకి మార్చి 'అఖండ 2' కోసం ప్రత్యేకంగా తయారు చేస్తున్నారు. ఈ కొత్త ఆయుధం డిజైన్ లో మైథాలజికల్ టచ్ ఉంటుందట, ప్రేక్షకులకి కొత్తదనాన్ని అందించాలని బోయపాటి స్పెషల్ కేర్ తీసుకుంటున్నారని టాక్. ఈ పవర్‌ఫుల్ వెపన్ చేతపట్టి అఘోర వేషంలో బాలయ్య మళ్లీ ఎలా మెరుస్తారో అనే ఆసక్తి ప్రేక్షకుల్లో ఇప్పుడు మొదలైంది. కొత్త ఆయుధంతో పాటు, బాలయ్య లుక్, డైలాగ్స్, యాక్షన్ స్ట్రీక్వెన్స్ అన్నీ ఈ సారి మరింత గ్రాండ్ గా ఉండబోతున్నాయని తెలుస్తోంది.




# యంగ్ హీరోతో శ్రీలీల రొమాన్స్

తెలుగు హీరోయిన్ శ్రీలీల బాలీవుడ్ లో ఎంట్రీ ఇస్తోన్న సంగతి తెలిసిందే. హిట్ ఫ్రాంచైజీ `ఆషికీ` నుంచి రిలీజ్ అవుతున్న మూడవ చిత్రమిది. ఇందులో అమ్మడు కార్తీక్ ఆర్యన్ కి జోడీగా నటిస్తుంది. అనురాగ్ బసు ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నాడు. ఇటీవలే ఓ బిగ్ షెడ్యూల్ కూడా పూర్తయింది. ఇందులో కార్తీక్ ఆర్యన్-శ్రీలీ మధ్య ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ పీక్స్ లో ఉంటుందని ఇప్పటికే ప్రచారంలో ఉంది. ఇద్దరి మధ్య పెదవి ముద్దులు..ఇంటిమేట్ సన్నివేశాలతో రక్తి కట్టించడం ఖాయమంటూ ప్రచారం జరుగుతోంది. సరిగ్గా ఇదే సమయంలో ఇద్దరు ప్రేమలో పడ్డట్లు కూడా వార్తలొచ్చాయి. అటు పైకార్తీక్ ఆర్యన్ ఇంటికి శ్రీలీల తల్లితో పాటు అటెండ్ అవ్వడంతో? ఈ ప్రేమ వ్యవహారమంతా నిజమా? అని బాలీవుడ్ కోడై కూసింది. అయితే ఈ ప్రచారాన్ని శ్రీలీల వెంటనే ఖండించింది. ఇద్దరి మధ్య ఎలాంటి లవ్ లేదని...కార్తీక్ ఆర్యన్ కుటుంబంతో తనకు ఎంతో కాలంగా తెలుసనని...రెండు కుటుంబాల మధ్య మంచి అనుబంధం ఉందని వివరణ ఇచ్చింది. దీంతో కార్తీక్ కేవలం స్నేహితుడు మాత్రమేనని క్లారిటీ వచ్చింది. తాజాగా కార్తీక్ ఆర్యన్ కూడా శ్రీలీల వృత్తి నైపుణ్యాల గురించి ఆకాశానికి ఎత్తేసాడు. తాను ఎంతో ప్రతిభావంతురాలు అన్నాడు. సెట్ లో ఎంతో కమిట్ మెంట్ తో..డెడికేషన్ తో పని చేస్తుందన్నాడు.





# ఓరుగల్లులో అందాల భామల సందడి





మిస్ వరల్డ్ 2025 పోటీల్లో పాల్గొనే సుందరీమణులు బుధవారం చారిత్రక ఓరుగల్లు నగరంలో పర్యటించారు. ఈ సందర్భంగా అతిథులకు తెలంగాణ సంప్రదాయం ప్రకారం బతుకమ్మ, మేళతాళాలతో స్వాగతం పలికారు. రామప్ప ఆలయం వద్ద చీరకట్టులో మెరిసిన అందాల భామలు గ్రూప్ ఫొటో షూట్లో పాల్గొన్నారు. అనంతరం రామప్ప ఆలయ విశిష్టతను టూరిజం గైడ్లు వారికి వివరించారు. అంతకుముందు హరిత కాకతీయ వద్ద మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి సందడి చేశారు. మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు రెండు బృందాలుగా ఏర్పడి వరంగల్ నగరంలో పర్యటించారు. మిస్ వరల్డ్ పోటీల్లో భాగంగా రాష్ట్రానికి వచ్చిన ప్రపంచ సుందరీమణులు వరంగల్ జిల్లాకు చేరుకోగా వారికి అపూర్వ స్వాగతం లభించింది. ఈ సందర్భంగా వారికి పూల మాలలు వేసి, పుష్పాలు చల్లుతూ స్వాగతం పలికారు. సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు, డోలు సన్నాయిలతో వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హనుమకొండలోని హరిత హోటల్ ప్రధాన ద్వారం ఎదుట బతుకమ్మ ఆడి సందడి చేశారు. బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ వారు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. తెలుగుదనం ఉట్టిపడేలా... పట్టుచీర, పట్టు పరికిణిలు కట్టుకొని తిలకం దిద్దుకొని అచ్చం తెలంగాణ ఆడపడుచుల్లాగా ముస్తాబైన అందగత్తెలు ముందుగా హనుమకొండలోని వేయిస్తంభాల ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు గంటకుపైగా ఇక్కడే గడిపిన ముద్దుగుమ్మలు ఫొటోలకు ఫోజులిచ్చారు. అక్కడికి విచ్చేసిన వారికి అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అనంతరం వారు వరంగల్ కోటను సందర్శించారు. ములుగు జిల్లా రామప్ప ఆలయానికి ప్రపంచ సుందరిమణులు చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాక టీఎస్., ఎస్పీ శబరిష, జిల్లా అధికారులు, టూరిజం శాఖ అధికారులు వారికి ఘన స్వాగతం పలికారు. గుస్సాడీ నృత్య ప్రదర్శన, ఒగ్గుడోలు ప్రదర్శన ద్వారా కళాకారులు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోకి చేరుకున్న సుందరిమణులు ఎవరికి వారే స్వయంగా కాళ్లు కడుక్కొని పూజలు చేసేందుకు ఆలయంలోకి వెళ్లారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు సిబ్బంది. వారికి ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత చరిత్ర ఆలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పురాతన ఆలయం రామప్ప ఆలయాన్ని తిలకించి మంత్రముగ్ధులయ్యారు. ఆలయ తీరుతెన్నులను తనివి తీర తిలకించి ఫిదా అయ్యారు.

–ప్రభాత సమాచారం, న్యూస్ డెస్క్









## మద్యానికి బానిసై వ్యక్తి మృతి

**రామకృష్ణాపూర్, మే 14 (ప్రభాత సమాచారం)**



మద్యానికి బానిసై ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం రామకృష్ణాపూర్ పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం స్థానిక శ్రీనివాస్ నగర్‌కు చెందిన పెండెల రామకృష్ణ(40) అనే వ్యక్తి సింగరేణి కార్మికుడు గత కొద్దిరోజులుగా మద్యానికి బానిసయ్యాడు. మృతుడు మంగళవారం ఎండలో వచ్చిన తను తిరిగి బుధవారం ఉదయం ఇంటి నుండి బయటికి రాకపోవడంతో ఇరుగు పొరుగు వారు మృతుని బంధువులకు, పోలీసులకు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు వెళ్లి చూడగా అప్పటికే మృతి చెందాడు.ఎండలో తిరిగి రావడం వలన వడదెబ్బ తాకి మృతి చెందివుంటారని మృతుని బందువులు ఫిర్యాదు చేయగా ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పట్టణ ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

## వడదెబ్బతో తునికాకు కూలీ మృతి

**చింతలమానేపల్లి, మే 14 (ప్రభాత సమాచారం)**

మండలంలోని అంబగట్టకు చెందిన తునికాకు కూలీ బండి విమల (58) వడదెబ్బతో మృతి చెందినట్లు ఎస్సై ఇస్లావత్ నరేష్ తెలిపారు. విమల ఈనెల 10న తునికాకు సేకరణకు వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. మంగళవారం అడవికి వెళ్లిన గ్రామస్తులకు మృతదేహం కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. మృతురాలి కుమారుడు కొండయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

## గుడుంబా పట్టివేత

**దస్తూరాబాద్, మే 14 (ప్రభాత సమాచారం)**

మండలంలోని గొడిసిర్యాలలో బుధవారం 25 లీటర్ల గుడుంబాను పట్టుకున్నట్లు ఎస్సై సాయికృష్ణ తెలిపారు. తమకు అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించగా గ్రామానికి చెందిన కొంపెల్లి నర్సయ్య వద్ద 8 లీటర్లు, జక్కుల సత్తవ్వ వద్ద 9 లీటర్లు, బత్తుల రాజన్న వద్ద 12 లీటర్ల గుడుంబాను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది సురేందర్, రజిత, కళ్యాణి పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థి ఆత్మహత్య

**కెరమెరి, మే 14 (ప్రభాత సమాచారం)**

తెల్లవారితే డిగ్రీ సెమిస్టర్ పరీక్షలకు హాజరు కావాల్సిన ఆ విద్యార్థి పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్సైమధుకర్ తెలిపిన వివరాల మేరకు హన్మాన్వాడకు చెందిన సెండే సోమయ్య, శాంతాబాయి దంపతుల కుమారుడు సెండే ఆకాశ్ (21) ఆసిఫాబాద్‌లోని డిగ్రీ కళాశాలలో బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. సదరు విద్యార్థి మూడు నెలలుగా కడుపులో నొప్పితో బాధపడుతున్నాడు. మంగళవారం సాయంత్రం ఇంటినుంచి బయటకు వెళ్లాడు. రాత్రయినా తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలానికి వెళ్లి చూడగా పురుగుల మందుతాగి విగతజీవిగా పడి ఉన్నాడు. వెంటనే ఆసిఫాబాద్ లోని ప్ర భుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుని తండ్రి సోమయ్య ఇచ్చిన ఫి ర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## చెరువులో దూకి మహిళ బలవన్మరణం

**బెల్లంపల్లి, మే 14 (ప్రభాత సమాచారం)**

అనారోగ్యంతో బాధపడుతున్న మహిళ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పట్టణంలోని బెల్లంపల్లి బస్తీలో చోటు చేసుకుంది. ఎస్‌హెచ్‌వో దేవయ్య తెలిపిన వివరాల మేరకు బస్తీలో నివాసం ఉంటున్న అయిల్ల పోశు (60)మూడు నెలల క్రితం పక్షవాతానికి గురైంది. పలు ఆస్పత్రుల్లో చికిత్స చేయించినా నయం కాకపోవడంతో మనస్తాపంతో బుధవారం బస్తీ శివారులోని చెరువులోదూకి ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల

# సిబిల్ పరిశీలన త్వరగా పూర్తి చేయాలి

### షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ ఈ.డి. చాతరాజులు దుర్గాప్రసాద్

**మంచిర్యాల, మే 14 (ప్రభాత సమాచారం)**




అర్హులైన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో అందిన దరఖాస్తుల సంబంధిత అభ్యర్థుల సిబిల్ స్కోర్ పరిశీలన ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని షెడ్యూల్డ్ కులముల సహకార సంస్థ ఈ.డి. చాతరాజులు దుర్గాప్రసాద్ అన్నారు. బుధవారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్, హాజీపూర్ మండలానికి సంబంధించిన బ్యాంక్ మేనేజర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, వ్యవసాయ, పశు సంవర్ధక శాఖల అధికారులకు ఏర్పాటు చేసిన సంయుక్త మండల బ్యాంకర్ల సమావేశానికి లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ.డి. మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువవికాసం పథకంలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సంబంధిత సిబిల్ స్కోర్ పరిశీలన ప్రక్రియ 2 రోజులలో పూర్తి చేసి సంబంధిత మండలాలు, మున్సిపాలిటీలకు వివరాలు అందించాలని తెలిపారు. జిల్లాలో 40 వేల 270 దరఖాస్తులను సిబిల్ పరిశీలన కొరకు పంపించడం జరిగిందని, సిబిల్ స్కోర్ నిర్ధారణ అనంతరం తదుపరి కార్యచరణ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ దరఖాస్తులను ఈ నెల 17వ తేదీ లోగా పరిశీలించి సంబంధిత మండల, మున్సిపల్ అధికారులకు అందించాలని తెలిపారు. మండలంలో ఏర్పాటు చేసిన కమిటీలు అభ్యర్థులను పారదర్శకంగా ఎంపిక చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు



**ఆదిలాబాద్, మే 14 (ప్రభాత సమాచారం)**

చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ జీవన్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ఖుర్షీదానగర్ కమ్యూనిటీ కాంటాక్ట్ కమ్ కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ రాత్రి 10.30 గంటల తర్వాత ఇంటిముందు గుంపులుగా కూర్చోవడం వంటివి చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. కాలనీలో అనుమానితులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. కార్డన్‌సెర్చ్‌లో భాగంగా కాలనీకి చెందిన ఓ వ్యక్తి బైక్ నంబర్ ప్లేట్ మార్చడంతో అతనిపై కేసు నమోదు చేయడంతో పాటు వాహనాన్ని సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టూటౌన్ సీఐ కరుణాకర్ రావు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కారు అదుపుతప్పి గాయాలు

**కోటపల్లి, మే 14 (ప్రభాత సమాచారం)**

మండలంలోని చెన్నూర్ కోటపల్లి ప్రధాన రహదారిపై కారు అదుపుతప్పి ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. నీల్వాయి ఫారెస్టు రేంజ్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న అప్పలకొండ బుధవారం చెన్నూర్ నుంచి నీల్వాయికి కారులో వెళ్తుండగా పాలవాగు సమీపంలో అదుపుతప్పి అటవీ ప్రాంతంలోకి దూసుకెళ్లింది. అప్పలకొండకు తలకు గాయాలయ్యాయి విషయం తెలుసుకున్న అటవీ అధికారులు చెన్నూర్ ఆస్పత్రికి, మెరుగైన వైద్యంకోసం మంచిర్యాల ఆస్పత్రికి తరలించారు.

## లైంగిక దాడి కేసులోపదేళ్ల జైలు

**నిర్మల్, మే 14 (ప్రభాత సమాచారం)**

మహిళపై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తికి నిర్మల్ కోర్టు జడ్జి శ్రీవాణి పదేళ్ల జైలు శిక్ష, రూ.1500 జరిమానా విధిస్తూ బుధవా రం తీర్పునిచ్చినట్లు కోర్టు సమన్వయల అధికారి డల్లుసింగ్ తెలిపారు. జిల్లా కేంద్రానికి చెందిన ఓ మహిళ ప్లాస్టిక్ వస్తువులు వేరుకుంటూ జీవనం సాగిస్తోంది. 2022 జులై 20న స్థానిక విద్యుత్ కార్యాలయం వద్ద ప్లాస్టిక్ వస్తువులు ఏరుకుంటూ ఉండగా జిల్లా కేంద్రానికి చెందిన సోన్న అడేల్లు ఆమెను చెట్ల పొదల్లోకి తీసుకెళ్లి అత్యాచారం జరిపాడు. బాధిత మహిళ పట్టణు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి సీఐ శ్రీనివాస్ కేసు నమోదు చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ వినోద్ రావు సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా నేరం రుజువు కావడంతో జడ్జి పైవిధంగా తీర్పునిచ్చారు.

## పలువురిపై కేసులు నమోదు

**ఆదిలాబాద్, మే 14 (ప్రభాత సమాచారం)**

వేర్వేరు ఘటనల్లో పలువురిపై బుధవారం కేసులు నమోదు చేసినట్లు టూటౌన్ ఎస్సై విష్ణుప్రకాశ్ తెలిపారు. ఇంటి వద్ద అక్రమంగా తెల్లకల్లు అమ్ముతున్న ఇం దిరానగర్ కాలనీకి చెందిన సతీష్ బైక్ నంబర్ ప్లేట్ మార్ఫింగ్ చేసి తిరుగుతున్న అబ్దుల్ ఆజాముల్‌పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా మద్యం సేవించేందుకు డబ్బులు ఇవ్వలేదని ఇందిరానగర్ కాలనీకి చెందిన గణేశ్‌పై అదే కాలనీకి చెందిన కృష్ణ, భుజంగ్, పవన్ దాడికి దిగారు. బాధితుని ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

## స్వగ్రామం చేరిన మృతదేహం

**సారంగాపూర్, మే 14 (ప్రభాత సమాచారం)**

మండలంలోని మలక్‌చించోలి గ్రామానికి చెందిన కుర్మె దేవన్న (50) ఈనెల 7న దుబాయ్‌లో గుండెపోటుతో మృతి చెందగా బుధవారం మృతదేహం స్వగ్రామం చేరుకుంది. దుబాయ్‌లోని అల్ హుబేదా అనే కం పెనీలో మూడు దశాబ్దాలుగా కార్మికుడిగా పనిచేసి అక్కడే మృతి చెందడంతో కుటుంబ సభ్యులు మృతదేహాన్ని స్వదేశానికి తెప్పించాలని ఎన్‌ఆర్‌ఐ అడ్వయిజరీ కమిటీ సభ్యుడు స్వదేశ్ పరికిపండ్లకు విజ్ఞప్తి చేశారు. ఆయన అక్కడి ఎంబసీ అధికారులతో మాట్లాడి మృతదేహాన్ని హైదరాబాద్ ఎయిర్ పోర్టు నుంచి ప్రత్యేక అంబులెన్‌లో చించోలికి పంపించగా కుటుంబ సభ్యులు అంత్యక్రియలు పూర్తి చేశారు.



### ప్రతి ఒక్కరూ రైతు

## గుర్తింపు పొందాలి

### జిల్లా వ్యవసాయాధికారి కల్పన

### హాజీపూర్‌లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**మంచిర్యాల, మే 14 (ప్రభాత సమాచారం)**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఫార్మర్ ఐడీ కార్యక్రమం ద్వారా రైతులు ప్రతి ఒక్కరూ రైతు గుర్తింపు పొందాలని జిల్లా వ్యవసాయాధికారి కల్పన అన్నారు. బుధవారం హాజీపూర్ మండలం సబ్బేపల్లి జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాలలో హాజీపూర్ రైతు ఉత్పత్తి సంఘం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వ్యవసాయాధికారి కల్పన మాట్లాడుతూ రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ సాగు చేసి భావితరాలకు మెరుగైన సాగు అందించాలని సూచించారు. బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్, శాస్త్రవేత్త డాక్టర్ కోట శివకృష్ణ మాట్లాడుతూ ప్రతీ రైతు సేంద్రియ సాగువైపు దృష్టి సారించాలని, నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని, సాగునీటిని ఆదా చేయాలన్నారు. జిల్లా ఉద్యానవన, పట్టుపరిశ్రమ అధికారులు రైతులకు సలహాలు, సూచనలు, సబ్సిడీలపై తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ ఏడీఏ అనిత, నిజామాబాద్, ఆదిలాబాద్ విత్తన ధ్రువీకరణ అధికారి సురేష్ కుమార్, ఎఫ్ పీఓ డైరెక్టర్లు శ్రీనివాసరావు, శంకర్, అభ్యుదయ రైతులు లక్ష్మణ్, సత్తయ్య, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా॥తిరుపతి, పంట ఉత్పాదక శాస్త్రవేత్త డా॥స్రవంతి, హాజీపూర్ మండల వ్యవసా యాధికారి కృష్ణ, ఉద్యానవన అధికారి సహజ, పట్టుపరిశ్రమ అధికారి సురేందర్, ఏఈఓ ప్రసన్న, ఉదయ్ పాల్గొన్నారు.

## లారీ బోల్తాపడి డ్రైవర్ మృతి

**కాసిపేట, మే 14 (ప్రభాత సమాచారం)**

లారీ బోల్తాపడి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని మల్కేపల్లి గ్రామానికి చెందిన రాకేశ్ (27)లారీ డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. లారీలో సిమెంటు లోడ్ చేసుకుని వెళ్తుండగా సిద్దిపేట వద్ద డివైడర్ను ఢీకొట్టాడు. దీంతో లారీ బోల్తాపడి అక్కడికక్కడే మృతి చెందాడు.

# చెడు కొలెస్ట్రాల్ తగ్గించుకోండిలా..!

**ప్రభాత సమాచారం, హెల్త్ డెస్క్**

మనం తీసుకునే ఆహారాల వల్లే శరీరంలో మంచి, చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుంటాయి. మంచి కొవ్వు ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు అందుతాయని.. చెడు కొలెస్ట్రాల్ వల్ల అర్థరైటిస్, గుండె జబ్బుల ముప్పు పెరగుతుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే ఆరోగ్యంగా ఉండాలంటే దీనిని తగ్గించుకోవాలని సూచిస్తున్నారు. ఇందుకోసం ఈ ఆహార పదార్థాలను రోజూవారీ ఆహారంలో చేర్చుకోవాలని సలహా ఇస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.





» ఓట్స్, చిరుధాన్యాలు, నట్స్, బార్లీని ఆహారంలో చేర్చుకొంటే చెడు కొలెస్ట్రాల్ సమస్య దరి చేరదని నిపుణులు చెబుతున్నారు. వీటిలో ఉండే బెటా గ్లూకాన్ శరీరంలో పేరుకొన్న చెడు కొలెస్ట్రాల్‌ను పోగొడుతుందని వెల్లడిస్తున్నారు. ఉదయం అల్పాహారంగా ఓట్స్‌తో చేసే పదార్థాలను పండ్ల ముక్కలతో కలిపి తీసుకొంటే మంచిదని సూచిస్తున్నారు. అలాగే ప్రొటీన్లు, పీచు పుష్కలంగా ఉండే బీన్స్, బఠాణీలు, రాజ్మాతో చేసే వంటకాలు రక్తపోటును అదుపులో ఉంచుతాయని వివరిస్తున్నారు. హృద్రోగానికి కారణమయ్యే కొలెస్ట్రాల్‌గా మారే చెడు కొవ్వును తగ్గిస్తాయని అంటున్నారు. ఇంకా పీచు, ఖనిజలవణాలు పుష్కలంగా ఉండే గింజ ధాన్యాలు, శనగలు, బాదం, వేరుశనగ, అక్రోట్లు రోజూ ఆహారంలో ఉండేలా జాగ్రత్తపడాలని తెలిపారు. వీటితో శరీరానికి మంచి కొలెస్ట్రాల్ అందుతుందని పేర్కొన్నారు.

**పండ్లు :** యాపిల్, ద్రాక్ష, స్ట్రాబెర్రీలతోపాటు అవకాడో, నారింజ, బత్తాయి వంటి సిట్రస్ పండ్లలో మెండుగా ఉండే పెక్టిన్.. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుందని తెలిపారు. ఇంకా సోయా పాలను అల్పాహారంతో కలిపి తీసుకొంటే ఈ సమస్యకు దూరంగా ఉండొచ్చని వెల్లడిస్తున్నారు. బ్లూబెర్రీస్, అరటి, స్ట్రాబెర్రీస్‌లోని యాంటీ ఆక్సిడెంట్స్ శరీరంలోని కొవ్వును పెరగకుండా సమన్వయం చేస్తాయని వివరిస్తున్నారు. ఇందులో పీచుతో పాటు యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమెటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయని.. ఇవి రక్తసరఫరాను మెరుగ్గా ఉంచుతాయని చెబుతున్నారు. ఫలితంగా కొలెస్ట్రాల్ పేరుకోకుండా కాపాడి హృద్రోగాలు, బ్రెయిన్ స్ట్రోక్స్ రాకుండా పరిరక్షిస్తాయని వెల్లడిస్తున్నారు.



**చేపలు :** చేపల్లో పుష్కలంగా ఉండే ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ రక్తంలో గడ్డలు ఏర్పడకుండా చేయడమే కాకుండా కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గిస్తాయని తెలిపారు. అందుకే వారానికి కనీసం రెండు లేదా మూడుసార్లు చేపలు తినాలని సూచిస్తున్నారు. ఇంకా కనోలా నూనె, అవిసెగింజలు, వాల్‌నట్స్ వంటివీ చెడు కొలెస్ట్రాల్‌ను దరిచేరనివ్వని అంటున్నారు. దీంతో పాటు వంటల్లో వెజిటబుల్ ఆయిల్స్ వినియోగం మంచిదని వివరిస్తున్నారు.



**వెల్లుల్లి :**



» ఇందులో ఉండే అల్లిసిన్ అనే రసాయనం చెడు కొలెస్ట్రాల్‌ను పెరగకుండా నియంత్రిస్తుందని అంటున్నారు. ఇంకా శరీరంలో అనవసరంగా పేరుకుపోయే కొవ్వును ఇది కరిస్తుందని.. ఫలితంగా హృద్రోగాలకూ దూరంగా ఉండొచ్చని చెబుతున్నారు. రోజూ పరగడుపున రెండు వెల్లుల్లి రెబ్బలను నమిలి మింగితే ఎన్నో ప్రయోజనాలు అందుతాయని వెల్లడిస్తున్నారు.

» "తాజా పండ్లు, కూరగాయలు, ఓట్స్ లో పీచు అధికంగా ఉంటుంది. ఇవి ఆహారం ద్వారా వెళ్లే కొవ్వు శరీరంలోకి చేరి పేరుకు పోకుండా ఉంటుంది. సోయాలో ఉండే గుణాలు చెడు కొలెస్ట్రాల్ను తగ్గిస్తాయి. పప్పులు, చిక్కుళ్లు తీసుకోవడం ద్వారా నీటిలో కరిగే పీచును ఎక్కువగా పొందవచ్చు. ఇది రక్తంలో కొవ్వును బయటకు తీసుకువచ్చేలా చేస్తుంది."

– **డాక్టర్ మధులిక ఆరుట్ల,**
పోషకాహార నిపుణులు



# ఉపాధి హామీ.. ఏదీ జవాబుదారీ?

- ఉపాధి హామీ పనులపై.. కూలీలలో తగ్గుతున్న ఆసక్తి..? ■ గతంలో అద్భుతం.. నేడు అధ్వానం
- రోజురోజుకు తగ్గుతున్న ఉపాధి హామీ కూలీలు ■ ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమేనా..?
- క్షేత్రస్థాయి పరిశీలనకు ఆసక్తి చూపని జిల్లా అధికారులు
- మండల అధికారుల సమావేశంతో సరిపెట్టుకుంటున్న ఉన్నతాధికారులు
- తూతు మంత్రంగానే ఉన్నతాధికారుల పర్యటనలు ■ ఉన్నతాధికారుల తీరుపై మండిపడుతున్న ప్రజలు
- క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించాలని డిమాండ్ చేస్తున్న స్థానికులు




**కుభీర్, మే 14 (ప్రభాత సమాచారం)**

గ్రామీణ పేదలకు జీవనోపాధి కల్పించే ఉపాధి హామీ పథకం అమల్లో జవాబుదారీతనం లోపిస్తున్నది. గ్రామాల్లో వసతుల కల్పనకు, వ్యవసాయ తోడ్పాటుకు, రైతులకు ఆసరాగా నిలుస్తున్న ఉపాధి హామీ పథకం అమలు తీరుపై ఏటేటా ఫిర్యాదులు పెరుగుతున్నాయి. ఏదైనా సమస్యను పరిష్కరించడంతోపాటు అది పునరావృతం కాకుండా చూడాల్సిన అధికార యంత్రాంగం.. పట్టించుకోకపోవడంతో సమస్యలు తీవ్రమవుతున్నాయి. ప్రతీ ఒక కూలికి వంద రోజులు పని కల్పించి ఆర్థికంగా ఆదుకోవాలన్న గొప్ప సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభివంచారు. కానీ కొందరు జిల్లా ఉన్నతాధికారుల నిర్లక్ష్యంతో ఉపాధి హామీ పథకం నీరుగారుతోంది. కూలీలకు ఉపాధి హామీ పథకంపై అవగాహన లేకపోవడంతో పని దొరకక వలసలు పోతున్నారు. ప్రతీ గ్రామంలో ఉపాధి హామీ పనులపై అవగాహన కల్పించాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు మండిపడుతున్నారు. దీంతో కూలీలు ఉపాధి హామీ పనులకు దూరమవుతున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ సైతం లోపించడంతో కూలీలకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది.

కూలీల వలసలను నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ప్రతి ఒక కూలికి వంద రోజులు పని కల్పించి ఆర్థికంగా కూలీలను ఆదుకోవాలని గొప్ప ఆశయంతో ఈ పథకం ప్రారంభించబడింది. అయితే కొందరి జిల్లా ఉన్నతాధికారుల నిర్లక్ష్యం వల్ల ఉపాధి హామీ పథకం నీరుగారుతోంది. కూలీలకు ఉపాధి హామీ పథకంపై అవగాహన లేకపోవడంతో కూలీలు పని దొరకక వలసలు పోతున్నారు. ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులపై అవగాహన కల్పించాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు మండిపడుతున్నారు. దీంతో కూలీలు ఉపాధి హామీ పనులకు దూరమవుతున్నారు. ఉన్నతాధికారులను సైతం పర్యవేక్షణ లోపించడంతో కూలీలకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది.

**రోజురోజుకు తగ్గుతున్న ఉపాధి హామీ కూలీల సంఖ్య...**

గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీలకు వంద రోజులు ప్రభుత్వం పని కల్పిస్తోంది. అయితే కూలీలకు పని కల్పించడంలో అధికారులు శ్రద్ధ చూపకపోవడంతో కూలీలు తీవ్రంగా నష్టపోతున్నారు. గతంలో కుబీర్ మండలంలో సుమారు 14 వేల మంది కూలీలు వెళ్లేవారు. ప్రస్తుతం 4 వేల కూలీలు మాత్రమే పనికి వెళ్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే కూలీలు పనులకు వెళ్లడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. దినదిన కూలీల సంఖ్య తగ్గుతున్న ఉన్నతాధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. మండల పర్యటనకు ఇలా వచ్చి అలా వెళ్తున్నారే తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకోవడం లేదు. వచ్చామా వెళ్ళామా అన్నట్టుగా ఉన్నతాధికారులు విహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి

**క్షేత్రస్థాయిలో నోచుకోని ఉన్నతాధికారుల పర్యవేక్షణ...**

ఉపాధి హామీ అధికారుల పనితీరుపై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి ఉపాధి హామీ కూలీలకు న్యాయం చేయాల్సిన ఉన్నతాధికారులు ఆ దిశగా ఆలోచించడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు పర్యవేక్షణ మండల అధికారుల వరకే జరుగుతోందని క్షేత్రస్థాయిలో పరిశీలనకు నోచుకోవడం లేదని విమర్శిస్తున్నారు. ఏదో వచ్చామా అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించామా..! వెళ్ళామా..! అన్నట్టుగానే ఉన్నతాధికారుల పర్యవేక్షణ జరుగుతోందని పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. అదే క్షేత్రస్థాయిలో పనులను పరిశీలిస్తే కూలీల సమస్యలు అధికారుల దృష్టికి వస్తాయి మండల స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తే సమస్యలు ఎలా తెలుస్తాయని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారుల పని తీరులో మార్పు రావాలని స్థానికులు కోరుతున్నారు.

**అసౌకర్యాల మధ్యనే ఉపాధి హామీ పనులు...**

ఉపాధి హామీ పని ప్రదేశాలలో కూలీలకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. కనీసం మంచినీటి సౌకర్యం సైతం ఏర్పాటు చేయడం లేదని కూలీలు మండిపడుతున్నారు. ఇలాంటి సమస్యలు ఉన్నతాధికారులకు ఈ విషయం తెలుసా..? తెలియదో..? కానీ అసౌకర్యాల మధ్యనే కూలీలు పనులు చేస్తున్నారు. ఏ ఒక్క జిల్లా అధికారి కూడా క్షేత్రస్థాయిలో పర్యటన చేసిన సందర్భాలు చాలా తక్కువ ఇటీవల ఇంచార్జీ పీడీ శ్రీనివాస్ మాత్రం క్షేత్రస్థాయిలో వెళ్లి పనులను పరిశీలించారు. కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. కానీ ఇప్పటివరకు పని ప్రదేశాలలో సౌకర్యాలు కల్పించిన దాఖలాలు లేవు.. ఇటీవల మండలానికి వచ్చిన ఏపీడి నాగవర్ధన్ సైతం సమస్యలపై ఆరా తీయకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. ఇలా వచ్చి సమావేశంలో కూర్చుని అలా వెళ్లిపోయారే తప్ప సమస్యలపై ఎక్కడ ఆరా తీసిన సందర్భం కనిపించలేదు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఉపాధి కూలీలకు పని కల్పించి పని ప్రదేశాలలో సౌకర్యాల సైతం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.





# కట్టర్ కాంగ్రెస్ వాదులుగా కార్యకర్తలు మారాలి..!

- నాయకులు, కార్యకర్తలు చిత్తశుద్ధితో పనిచేయాలి, ప్రజలతో మమేకం కావాలి..
- ప్రభుత్వ పథకాలను గడప గడపకు తీసుకెళ్ళాలి
- స్థానిక ఎన్నికలలో సత్తా చాటాలి
- రాజ్యాంగమే మనకు రక్ష... రాజ్యాంగ రక్షణకు కృషి చేయాలి
- పార్టీ కోసం కట్టపడ్డ వారికి సముచిత స్థానం
- సోషల్ మీడియా వేదికగా ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలి
- ఖానాపూర్ నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో దిశా నిర్దేశం
- పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ బోజ్జు పటేల్, ఉర్దూ అకా డమి చైర్మెన్ తాహేర్ బిన్ హందాన్,టీపిసిసి పరిశీలకులు ఆవేష్,చంద్రశేఖర్ గౌడ్, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి

**ఖానాపూర్, మే 14 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కట్టర్ కాంగ్రెస్ వాదులుగా తయారవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడప గడపకు తీసుకువెళ్లాలని టీపీసీసీ పరిశీలకులు చంద్రశేఖర్ గౌడ్, ఆవేశ్ , ఖానాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. బుధవారం ఖానాపూర్ మండల కేంద్రంలోని జేకే ఫంక్షన్ హాలులో నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ పరిశీలకులు,ఖానాపూర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం తేవడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కూడా కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న కేసీఆర్ కుటుంబం సిరిసంపదలు గల రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందన్నారు.దేశంలో బీజేపీ పార్టీ కుల, మత, ప్రాంత వైశ్యమ్యాలను సృష్టిస్తోందన్నారు. రాజ్యాంగాన్ని మార్చడానికి బిజెపి కుట్ర పన్నుతుందన్నారు.నాడు తెలం గాణ రాష్ట్రంలో ఇంద్రవెల్లి గడ్డపై దళిత గిరిజన దండోరా సభను నిర్వహించి, అధికారంలో వచ్చామని తెలిపారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు పార్టీ ఉంటుందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేలా, కార్యకర్తలంతా సైనికుల్లా క్షేత్రస్థాయిలో పని చేయాలన్నారు. కష్టపడి పనిచేసిన వారికే నామినేట్ పదవులు దక్కుతాయని అన్నారు. పైరవీలకు ఇక్కడ తావు లేదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై బీజేపీ బీఆర్ఎస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలను సోషల్ మీడియా వేదికగా తీపి కొట్టాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్నీ కాపాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని పేర్కొన్నారు. గ్రామ గ్రామాన జైబాపు... జైభీం...జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించాలనీ అన్నారు.ప్రతి కార్యకర్త కట్టర్ కాంగ్రెస్ వాదులుగా తయారవ్వాలన్నారు.బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు శ్రీ కూచాడి శ్రీహరిరావు ,రాష్ట్ర పరిశీలకులుగా తహర్బిన్ హందన్, మాజీ మంత్రి వేణుగోపాల్ చారి, ఖానాపూర్ నియోజకవర్గంలోనీ అన్ని మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, నియోజకవర్గం స్థాయి అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యవర్గం, మార్కెట్ కమిటీ చైర్మన్ లు డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపిటిసిలు, అర్బన్ బ్యాంక్ చైర్మన్లు, డైరెక్టర్లు, పీసీసీ, ఎన్ఎస్యూఐ, యూత్ కాంగ్రెస్, మెంబర్లు, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, తాజా, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు, గ్రామస్థాయి నుండి నియోజకవర్గం స్థాయి ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం విక్రయించాలి

**ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**
**కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

**ఉట్నూర్, మే 14 (ప్రభాత సమాచారం)**

మండలంలోని గంగన్నపేట గ్రామంలోని రైస్ మిల్ వద్ద మహిళ సమాఖ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. రైతులు తమ పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మాలని సూచించారు. దళారులను నమ్మి మోసపోవద్దని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీ వో పీడీ రాథోడ్ రవీందర్, జైనూర్ వ్యవసాయ మార్కె ట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్ రావు, ఆదిలాబాద్ జిల్లా ఆర్టీఐ మెంబర్ దూట రాజేశ్వర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చంద్రయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇక్బాల్, మండల అధ్యక్షుడు ఖయ్యూం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ సంఘం నాయకులు పాల్గొన్నారు.





విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY



# అకాల వర్షంతో తడిసిన ధాన్యం

**ఖానాపూర్, మే 14 (ప్రభాత సమాచారం)**

రైతు సేద్యం దినదిన గండం నూరేళ్ళు ఆయుశ్యులా మారింది. అప్పులు, వడ్డీలు ఎలా ఉన్నా చేతికొచ్చిన పంట నోట్లోకి రాలేని పరిస్థితులు నెలకొన్నాయి. కోత కోసి, ధాన్యం తేమ లేకుండా ఆరబెట్టినా సకాలంలో కొనుగోలు చేయకపోవడంతో అకాల వర్షాలకు రైతు పరిస్థితి ధీనంగా తయారైంది. బుధవారం ఖానాపూర్ మండలంలో కురిసిన అకాల వర్షానికి రైతు కల్లాల్లో ఆరబెట్టుకున్న వరి ధాన్యం తడిసి ముద్దయింది. మార్కెట్ యార్డ్‌లో విక్రయానికి తీసుకువచ్చిన ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



## 16న నిర్మల్‌కు రెవెన్యూ శాఖ మంత్రి

# పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాక

**ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ జానకి**

**నిర్మల్, మే 14 (ప్రభాత సమాచారం)**

ఈనెల 16న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా పర్యటన నేపథ్యంలో కుంటాల మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాట్లను బుధవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల, అదనపు ఎస్పీ అవినాష్ కుమార్‌లతో కలిసి పరిశీలించారు. మంత్రి పర్యటన సజావుగా సాగేందుకు అవసరమైన ఏర్పాట్లను అధికారులతో సమీక్షించి, తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

# ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, మే 14 (ప్రభాత సమాచారం)**



జిల్లాలో ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అభి లాష అభినవ్ బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఇటీవల జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో సర్కారు భూములు ఆక్రమణకు గురవుతున్న విషయాలు గుర్తించామని, వాటిని రెవెన్యూ అధికారులు వెంటనే స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ అధికారులకు సర్కారు భూము లపై ఎటువంటి ఆక్రమణను అయినా కఠినంగా అణచివేయాలని సూచించడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. ఇప్పటికే పలు మండలాల్లో రెవెన్యూ శాఖ సర్వేలు చేపట్టి, చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని, ఇకపై అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు.